Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

P.V.Narayana
☎ : (S) 0891-2515158
74519 19119
NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com
THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 117 విశాఖపట్నం, 14 ఫిబ్రవరి 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

బిజెపి ఎంపీ జీవీఎల్ కృషితో విశాఖలోని దివ్యాంగులకు రెండున్నర కోట్ల విలువగల ఉపకరణాల ఉచిత పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు కృషితో అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలోని దివ్యాంగులకు ఉచితంగా ఈ నెల 15న అందచేయబడుతున్న రెండు కోట్ల పాతిక లక్షల రూపాయలు విలువైన బ్యాటరీ మరియు మాన్యువల్ ట్రై సైకిల్స్‌లను జీవీఎల్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.

జీవీఎల్ కృషితో విశాఖ వ్యాప్తంగా సుమారుగా 3 వేల ఉపకరణాలను దివ్యాంగులు పొందనున్నారు.

జీవీఎల్ ఆధ్వర్యంలో రేపు 15వ తారీఖున కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలాచే విశాఖలోని దివ్యాంగులకు ఇవి డిఎల్‌బి గ్రౌండ్, పోస్ట్ హాస్పటల్ వద్ద ఉచితంగా అందచేయబడతాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా, విశిష్ట అతిథిగా ఎంపీ జీవీఎల్ నరసింహారావు, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు హాజరు కానున్నారు.

ఆడుదాం - ఆంధ్రతో యువతలో నూతనోత్తేజం : ఆర్.కె. రోజా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు చోటు చేసుకున్నాయని, క్రీడా రంగానికి పెద్దపీట వేస్తూ అమోఘమైన నిర్ణయాలు తీసుకున్నారని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె. రోజా పేర్కొన్నారు. ఆయన పాలనాకాలం క్రీడారంగానికి స్వర్ణయుగం లాంటిదని ఆమె అభివర్ణించారు. యువతను దృష్టిలో పెట్టుకొని నిర్వహించిన ఆడుదాం - ఆంధ్ర క్రీడల ద్వారా యువతలో నూతనోత్తేజం వచ్చిందని ఉద్ఘాటించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది యువత ఈ క్రీడల్లో భాగస్వామ్యమై వారి ప్రతిభను చాటుకున్నారని గుర్తు చేశారు. ఆంధ్రా యూనివర్శిటీ క్రీడా మైదానంలో మంగళవారం జరిగిన ఆడుదాం - ఆంధ్ర రాష్ట్ర స్థాయి కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌ను తిలకించేందుకు విచ్చేసిన మంత్రి ఫైనల్ జట్టుతో కాసేపు కబడ్డీ ఆడారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు. ఆడుదాం - ఆంధ్ర క్రీడల ద్వారా యువతలో ఒక రకమైన ఉత్సాహాన్ని నింపామని, భవిష్యత్తుపై ఆశా దృక్పథాన్ని కల్పించామని పేర్కొన్నారు. యువతకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుందని మంత్రి ఉద్ఘాటించారు. కార్యక్రమంలో భాగంగా ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, సినీ నటుడు జోగినాయుడు, శాప్, క్రీడాప్రాధికార సంస్థ అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైసీపీ సోషల్ మీడియాకు షర్మిల సవాల్-వైఎస్,జగన్ డీఎస్సీల మధ్య తేడా

ఏపీలో వైసీపీ ప్రభుత్వంపై నిత్యం దుమ్మెత్తి పోస్తున్న పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఇవాళ ఆ పార్టీ సోషల్ మీడియా టార్గెట్‌గా ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వైసీపీ సర్కార్ పై తాను చేస్తున్న విమర్శలకు కౌంటర్లు ఇస్తున్న సోషల్ మీడియా విభాగం చేతనైతే తన ప్రశ్నలకు జవాబు ఇవ్వాలంటూ ఆమె సవాల్ చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో తాజాగా ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీని టార్గెట్ చేస్తూ షర్మిల అన్న వైఎస్ జగన్‌ను టార్గెట్ చేశారు. మధ్యలో తండ్రి వైఎస్సార్‌ను కూడా లాగారు.

గతంలో 52 వేల పోస్టులతో మహానేత వైఎస్సార్ డీఎస్సీ వేస్తే

ఇప్పుడు ఆయన వారసుడిగా చెప్పుకునే జగన్ అన్న 6 వేల పోస్టులతో దగా డీఎస్సీ వేశాడని వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రభుత్వ వ్యక్తిగత విమర్శలు చేసే వైసీపీ నాయకులు, వీళ్ళను మోసే సోషల్ మీడియాకు ఓ సవాల్ అంటూ షర్మిల పలు ప్రశ్నలు సంధించారు. ఇందులో గతంలో వైఎస్ హయాంలో నిర్వహించిన డీఎస్సీకి, ఇప్పుడు జగన్ సర్కార్ నిర్వహిస్తున్న డీఎస్సీకి మధ్య తేడా గుర్తుచేశారు.

2019 ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు 25 వేల టీచర్ పోస్టుల భర్తీ ఎక్కడని అన్న జగన్‌ను షర్మిల ప్రశ్నించారు. 5 ఏళ్లు నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన ఎందుకు చేశారని నిలదీశారు. ఎన్నికలకు నెలన్నర ముందు 6 వేల పోస్టుల భర్తీ చేయడంలో ఆంతర్యం ఏమిటన్నారు. టెట్, డీఎస్సీ కలిపి నోటిఫికేషన్

(మిగతా 2లో)

అది వైసీపీకి అంతిమయాత్ర.. దమ్ముంటే రా.. జగన్ కు లోకేష్ సవాల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో పోటాపోటీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు. ఇక ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీ నుండి చంద్రబాబు రా కదలిరా సభలను నిర్వహిస్తే, నారా లోకేష్ శంఖారావం సభలతో ప్రజల్లోకి వెళ్తున్నారు.

తాజాగా లోకేష్ శ్రీకాకుళం జిల్లా పాతపట్టంలో నిర్వహించిన శంఖారావం సభలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రోజుకో మోసం, పూటకో అబద్ధం జగన్ తీరని ఆయన చెప్పేవన్నీ

అబద్ధాలేనని లోకేష్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు జగన్ తియ్యని మాటలు చెప్పారని, అధికారంలోకి రాగానే అన్ని మర్చిపోయారని విమర్శించారు. ఏటా డీఎస్సీ అని చెప్పి ఎన్నికలకు ముందే నోటిఫికేషన్ ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు.

టిడిపి జనసేన ప్రభుత్వం రాగానే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తామని లోకేష్ వెల్లడించారు. మా నమ్మకం నువ్వే జగన్ అని బోర్డులు పెడుతున్నారని, జగన్‌ను తల్లి, చెల్లి నమ్మడం లేదని అలాంటప్పుడు ప్రజలు ఎలా నమ్ముతారు అంటూ ప్రశ్నించారు. ప్రాణహాని ఉందని షర్మిల, సునీత చెప్పే పరిస్థితి వచ్చిందని లోకేష్ పేర్కొన్నారు.

ఇంట్లో ఉన్న మహిళలకు రక్షణ కల్పించలేని జగన్ రాష్ట్ర ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తారు

(మిగతా 2లో)

వాగ్దానాలు విస్మరించి రైతులను సీఎం జగన్ అవమానించారు: పురందేశ్వరి

అమరావతి: ముఖ్యమంత్రి జగన్ నిజంగా రైతుల పక్షపాతి అయితే వారంతా ఎందుకింత నైరాశ్యంలో ఉన్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నించారు. తమ ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా ప్రచారం చేసుకుంటోన్న సీఎం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి అవమానించిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. ప్రతి ఒక్కరి నెత్తిన రూ.2.5లక్షల అప్పు ఉంచారన్నారు. విజయవాడలో భారతీయ జనతా పార్టీ కిసాన్‌మోర్చా అధ్యర్యంలో నిర్వహించిన రైతు గర్జన సభలో ఆమె ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

'విత్తనం నుంచి మార్కెటింగ్ వరకు రైతులను ముందుండి నడిపిస్తామని జగన్ అధికారంలోకి రాకముందు చేసిన ప్రసంగాలకు వాస్తవాలకు మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉంది. ఆత్మ హత్యల్లో రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో నిలవడం అత్యంత ఆవేదన కలిగిస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమ యంలో నష్టపోయిన వ్యవసాయ దారులను ఆదుకోలేదు. ధరల స్థిరీకరణ, విపత్తుల నిధులు ఏమయ్యాయి? నీటిపారుదల

ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. అస్తమయ్య ప్రాజెక్టు నిర్వాసితులకు నేటికీ న్యాయం చేయలేకపోయారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం కింద విడుదల చేస్తోన్న నిధులతో కనీసం సాగునీటి కాలువ మరమ్మత్తులు కూడా చేయించలేని దయనీయ పరిస్థితిలో పాలన సాగిస్తున్నారు. తనకున్న అలవాటు ప్రకారం బటన్ నొక్కి చివరికి రైతులకు కేంద్రం ఇస్తోన్న నిధులను కూడా లాగేసుకుంటున్నారు" అని మండిపడ్డారు.

రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి రైతులను కూడా అరెస్టు చేస్తూ ప్రజా కంఠక పాలన సాగిస్తున్నారని భాజపా జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ ధ్వజమెత్తారు. వ్యవసాయ రుణాలు సక్రమంగా ఇవ్వడం లేదని, యాంత్రీకరణ అటకెక్కించారని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ముందస్తు జాగ్రత్తలను సూచించే వాతావరణం కూడా రాష్ట్రం లో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏడు సాగు నీటి ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో తీసుకొని వాటి పూర్తికి సహకరిస్తామని ముందుకొచ్చినా సమగ్ర ప్రాజెక్టు నివేదిక పంపించే తీరిక కూడా జగన్ సర్కారుకు లేదని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేస్తున్నట్లు తన సొంత పత్రికల్లో ప్రకటనలు వేసుకోవడం సిగ్గుచేటన్నారు. పోలవరం ప్రాజెక్టు కింద అంచనాలు పెంచి నిధుల కోసం కేంద్రానికి వినతులు ఇస్తున్నారని, కేంద్రం నుంచి రూ. 55 వేల కోట్ల రూపాయల నిధులు మంజూరైతే, అందులో పది వేల కోట్ల రూపాయలను కాజేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జే టాక్స్ పేరిట అందరిపై అదనపు భారం మోపుతున్నారని మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు విమర్శించారు.

'కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్తు' పథకాన్ని ప్రారంభించిన ప్రధాని

కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్తును అందించేందుకు వీలుగా పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ప్రకటించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్యులకు కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా ఈసారి బడ్జెట్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఈ దిశలో అడుగు ముందుకు వేసింది. ఇందులో భాగంగా ప్రధాని ఈ పథకాన్ని ప్రకటించారు. ప్రధాని మోదీ ఎక్స్

వేదికగా ప్రకటన చేశారు.

మరింత స్థిరమైన అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజన' పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. రూ.75వేల కోట్ల పెట్టుబడితో తీసుకువస్తున్న ఈ ప్రాజెక్టుతో ప్రతి నెల రూ.300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించి కోటి కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. దీని కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు బ్యాంకుల నుంచి భారీ రాయితీపై రుణాలు పొందవచ్చునని తెలిపారు. ప్రజలపై ఎలాంటి వ్యయ భారం ఉండదన్నారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

పరమ గురువుల దివ్యాశీస్సులతో

కంచి పరమాచార్య శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు
బ్రహ్మర్షి శ్రీ శ్రీ శ్రీ 1011 బర్రాని దాదాజీ
మాస్టర్ సి.వి.వి. గారు
మాస్టర్ ఇ.కె.గారు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు

శ్రీరామ షడక్షరపూర్వక హనుద్వైభవ మహాయాగం
మరియు
హనుమద్వైభవ ప్రవచనములు
సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి
"బ్రహ్మ శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారిచే
ఎబిసి పార్క్, (శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన), సెక్టార్ -6, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్టణం నందు
తేదీ: 8-2-24 నుండి 14-2-24 వరకు
ప్రతిరోజు సాయంత్రం గం॥6.30 నుండి గం॥8.30 వరకు
"హనుమద్వైభవ ప్రవచనములు" (హనుమాన్ చాలీసా వ్యాఖ్యానంతో) నిర్వహించబడును
ప్రతి రోజు సాయంకాలం గం॥5.30 నుండి 6.15 వరకు "సాంస్కృతిక కార్యక్రమములు" జరుగును

సాంస్కృతిక కార్యక్రమములు

8-2-24 శ్రీమతి రత్నమాల బృందంచే "అన్నమాచార్య కీర్తనలు"
9-2-24 శ్రీమతి మానం లక్ష్మి బృందంచే "కోలాటం"
(శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ విరచిత హనుమద్విర్తనలు)
10-2-24 శ్రీమతి కొడుకుల కృష్ణవేణి బృందంచే "అన్నమాచార్య కీర్తనలు"
11-2-24 శ్రీ ఆకొండి వేంకటరావు బృందంచే "భక్తి సంగీతము"
12-2-24 శ్రీమతి కల్పన (మద్రాస్) చే "కూచిపూడి నృత్యం"
(శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ విరచిత హనుమద్విర్తనలు)
13-2-24 శ్రీ దుర్గారావు చే "భక్తి సంగీతము"
(శ్రీ ఎం.ఎస్ రామారావు విరచిత "సుందరకాండ")
14-2-24 శ్రీ చైతన్య బ్రదర్స్ బృందంచే భక్తరామదాసు కీర్తనలు "భక్తి సంగీతము"

గమనిక : ప్రతి రోజు
ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు
విశేష పూజా కార్యక్రమములు నిర్వహింపబడును.
కార్యక్రమ వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్టణం.

వివరాలకు : శ్రీమతి అరుణ గాయత్రి
సెల్ : 9160885953

ఇట్లు
శ్రీ డి.శ్రీనివాస్
శ్రీ వి.వి.ఆదినారాయణ మూర్తి
ఆహ్వాన సంఘం

మరికొన్నేళ్లు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్
వైసీపీ నేతల వ్యాఖ్యలపై కాంగ్రెస్ రియాక్షన్



ఎన్నికల సమయంలో ఏపీ రాజధాని అంశం మరోసారి కాక పుట్టిస్తోంది. అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్ విజాగ్ అయ్యే దాకా హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలన్న వాదన వైసీపీదైతే, తిరుపతి రాజధాని అంశాన్ని కాంగ్రెస్ తెర మీదకి తెచ్చింది. ఆస్తుల పంపకం, హామీల అమలు జరగకుండా రాజధానిపై హక్కు వదులు కోకూడదంటున్న రాయలసీమ ఉద్యమకారులు తిరుపతి క్యాపిటల్‌పై రాజకీయ ఒత్తిడికి డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఎన్నికల సమయంలో ఏపీ రాజధాని హడావుడి హాట్ టాపిక్ గా మారబోతోంది.

రెండుగా విడిపోయిన తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ అంశంపై ఇప్పుడు పొలిటికల్ చర్చ ప్రారంభమైంది. మే నెల చివరి నాటికి హైదరాబాద్ ఉమ్మడి రాజధాని హక్కును ఏపీ కోల్పోతున్న తరుణంలో రాజధాని అంశం ఆసక్తికరంగా మారింది. మూడు రాజధానులతో ముందుకు వెళ్తున్న వైసీపీ పరిపాలన రాజధానిగా విశాఖపట్నం అయ్యే దాకా హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగాలంటోంది.

హైదరాబాద్‌ను పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉంచాలన్న విభజన చట్టం నిబంధనపై మళ్లీ రగడ మొదలైంది. ఈ ఏడాది జూన్‌తో పదేళ్ల గడువు పూర్తవుతుండడంతో పొడిగింపు కోసం ఏపీ పట్టుపట్టబోతోందా? అదే జరిగితే తెలంగాణ రియాక్షన్ ఏంటి? పార్లమెంటు సమావేశాల్లో ఈ లొల్లి ముదరబోతోందా? రెండు రాష్ట్రాల్లో రాజకీయ నేతల కామెంట్లు చూస్తే అదే అనిపిస్తోంది.

ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను మరికొంతకాలం కొనసాగించాలని ఏపీ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. విజాగ్‌లో పరిపాలన రాజధాని ఏర్పాటు అయ్యే వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఉంచే అంశంపై కేంద్రంతో చర్చిస్తామన్నారు వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి. ప్రస్తుతం ఏపీలో రాజధాని నిర్మాణం చేపట్టే పరిస్థితి లేదని.. వాస్తవ పరిస్థితుల్ని రాజ్యసభలో ప్రస్తావిస్తామన్నారు. అయితే ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఇంకొన్నేళ్లు కొనసాగించాలన్న ప్రతిపాదన మంచిదే అని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి అభిప్రాయపడ్డారు. అయితే ఇది వైవీ సుబ్బారెడ్డి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే అని పార్టీ విధానం కాదని తెలిపారు.

ఈ అంశంపై వైసీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి భిన్నంగా స్పందించారు. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగించడం సరికాదని తెలిపారు. ఇక ఐదేళ్లు కళ్లు మూసుకుని ఇప్పుడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు పెంచాలనడం ప్రజలను మోసం చేయడమే అన్నారు టీడీపీ నేత పత్తిపాటి పుల్లారావు. అమరావతిని నాశనం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ ప్రతిపాదన సరికాదని బీజేపీ నేత, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి అన్నారు. ఇప్పటికే ఎవరి పరిపాలన వారు సాగిస్తున్నారని గుర్తు చేశారు.

అయితే హైదరాబాద్ జోలికి వస్తే ఊరుకోబోమని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హెచ్చరించారు. ఎవరి పాలన వాళ్లు చేసుకుంటున్న సమయంలో ఈ ప్రతిపాదన మంచిదికాదన్నారు. ఉమ్మడి రాజధాని కామెంట్స్‌పై తెలంగాణ కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కోసం వైసీపీ సెంటిమెంట్ రాజకీయాలు తెరమీదకి తెస్తాందన్నారు అద్దంకి దయాకర్. వచ్చే ఎన్నికల్లో జగన్, కేసీఆర్ లబ్ధి కోసమే మొన్నటిదాకా KRMB అంశం, ఇప్పుడు ఉమ్మడి రాజధాని అంశంతో మళ్లీ సెంటిమెంట్ రాజేస్తున్నారని అద్దంకి దయాకర్ ధ్వజమెత్తారు. ఇంకా ఆంధ్ర తెలంగాణ సెంటిమెంట్ ఉంటుందనుకోవడం మూర్ఖత్వమని, పదేళ్లలో ఏపీ రాజధాని ఏర్పాటు చేసుకోవడంలో ఆక్కడి రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయని అద్దంకి దయాకర్ విమర్శించారు.

అయితే కాంగ్రెస్ ఇప్పుడు మరోసారి తిరుపతి క్యాపిటల్ అంశాన్ని తెరమీదికి తెచ్చింది. 1953 లోనే రాయలసీమలోని తిరుపతి రాజధాని కావాల్సి ఉందంటున్న వాదన ఆ పార్టీ లేవనెత్తుతోంది. బ్రహ్మంగారి కాలజ్ఞానం తిరుపతిని రాజధాని చేస్తాందన్న నమ్మకం వ్యక్తం చేస్తాంది. తిరుపతి రాజధాని కానుందంటున్న మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్, తిరుపతి రాజధాని అయ్యేందుకు అన్ని అర్హతలు ఉన్నాయంటున్నారు. బ్రహ్మంగారి మాట నిజం కాబోతోందని తిరుపతికి రాజధానిని చేసేందుకు రాజకీయ ఒత్తిడి తీసుకొస్తామంటున్నారు చింతామోహన్.

ఇక రాయలసీమ రాష్ట్రానికి శాశ్వత రాజధాని ఇవ్వాల్సిందే నంటున్న రాయలసీమ ఉద్యమకారులు కాంగ్రెస్ డిమాండ్‌ను స్వాగతిస్తున్నారు. 2014 విభజన సమయంలోనే తిరుపతి రాజధాని అంశంపై అప్పటి ఎంపీ చింతామోహన్ ఇచ్చిన లేఖను పరిగణలోకి తీసుకున్న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ శివరామకృష్ణన్ కమిటీకి రెఫర్ చేశారని చెబుతున్నారు. అధికారికంగా అప్పటి ప్రధాని మన్మోహన్ పరిగణలోకి తీసుకోవాలని లేఖ రాసిన అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి ఉంటే తిరుపతికి రాజధాని వచ్చి ఉండేదంటోంది రాయలసీమ మేధావుల ఫోరం. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండాలన్న అంశం హక్కులతో కూడుకున్నదంటోంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న చిన్న చిన్న విషయాలతో పలు సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయంటున్న రాయలసీమ ఉద్యమకారులు విభజన చట్టం హామీలు అమలయ్యేంత వరకు హైదరాబాద్‌పై ఉమ్మడి హక్కు కొనసాగించాలంటున్నారు. పొలిటికల్ డిమాండ్‌ను స్వాగతిస్తామంటున్నారు రాయలసీమ మేధావుల ఫోరం కన్వీనర్ పురుషోత్తం రెడ్డి.

పంచాంగం

బుధవారం 14-02-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం , హేమంత ఋతువు
మాఘ మాసం

తిథి : శు. పంచమి సా. 06.17
నక్షత్రం : రేవతి సా. 04.34
వర్జ్యం : రా. 05.10 ల 06.49

(మొదటి పేజీ తరువాయిలు)

వైసీపీ సోషల్ మీడియాకు పర్మిల సవాల్- వైఎస్, జగన్ డీఎస్సీల మధ్య తేడా ఇదే..!

ఇస్తే అభ్యర్థులు దేనికి ప్రిపేర్ అవ్వాలన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లో పరీక్షలు పెట్టడం దేశంలో ఎక్కడైనా ఉందా అని అడిగారు.

టెట్‌కి 20 రోజులు,తర్వాత డీఎస్సీ మధ్య కేవలం 6 రోజుల వ్యవధేనా ఇచ్చేది అని పర్మిల అడిగారు. వైఎస్ హయాంలో 100 రోజుల గడువు ఇచ్చిన సంగతి వారసుడు జగన్ కి గుర్తులేదా అని అడిగారు. ఇచ్చిన సిలబస్ ప్రకారం ఒక్కో అభ్యర్థి 150 పుస్తకాలు చదవాలని మీకు తెలియదా అని ప్రశ్నించారు. రోజుకి 5 పుస్తకాలు చదవడం అభ్యర్థులకు సాధ్యపడే పనేనా అని అడిగారు.

మానసిక ఒత్తిడికి గురిచేసి నిరుద్యోగులను పొట్టన పెట్టుకోవాలని కుట్ర చేస్తున్నారా ? ఇది కక్ష సాధింపు చర్య కాదా? అని పర్మిల నిలదీశారు. నవ రత్నాలు,జాతి రత్నాలు అని చెప్పుకొనే జగన్ అన్న.. ఆయన చుట్టూ ఉండే సకలం శాఖ మంత్రులు ఈ 9 ప్రశ్నలకు దమ్ముంటే సమాధానం చెప్పాలన్నారు.

అది వైసీపీకి అంతిమయాత్ర.. దమ్ముంటే రా.. జగన్ కు లోకేష్ సవాల్

అంటూ విమర్శించారు. జగన్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నందుకు పర్మిలను బెదిరిస్తున్నారని లోకేష్ పేర్కొన్నారు. జగన్ ను చూస్తే కోడి కత్తి, చంద్రబాబును చూస్తే కియా కారు గుర్తు వస్తాయని లోకేష్ ఎద్దేవా చేశారు. జగన్ ప్రజనరీ, చంద్రబాబు విజనరీ అని పేర్కొన్నారు.

ఏ తప్పు చేయని చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారని, లక్ష కోట్ల ప్రజాధనం లూటీ చేసిన జగన్ తొందరలోనే జైలుకు వెళతారని లోకేష్ హెచ్చరించారు. బాంబులకే భయపడని కుటుంబం మాది పనికిమాలిన కేసులకు భయపడతామా అంటూ ప్రశ్నించారు. అవినీతిపై చర్చకు సిద్ధమని జగన్ కు సవాల్ చేస్తున్నానని, ఎవరు ఎంత అవినీతి చేశారో చర్చలో తేలిపోతుంది దమ్ముంటే రావాలని లోకేష్ జగన్ కు సవాల్ విసిరారు. కోట్లు ఖర్చుపెట్టి యాత్ర 2సినిమా తీస్తే అది వైసీపీకి అంతిమ యాత్రగా మారిందన్నారు. జగన్ ఇటీవల మీ బిడ్డ మీ బిడ్డ అని ప్రచారం చేసుకుంటున్నాడు అని నమ్మి ఓటేస్తే మోసం చేస్తాడని, మీ భూములు కబ్జా చేస్తాడని పేర్కొన్నారు.

మండల సమైక్య ఆదాయం మరింత పెంపొందించాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండలంలో లైన్ కొత్తూరు మహిళా సమైక్య నందు నెలవారీ ఈసీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశానికి అనకాపల్లి జిల్లా డి ఆర్ డి ఎ పథక సంచాలకుల హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలో చేపడుతున్న వివిధ జీవనోపాధులపై సమీక్షతో పాటుగా, ఆరోగ్యశ్రీ, ఎలక్షన్ కమిషన్ సంబంధించి యాప్‌లు డౌన్లోడ్ చేయించి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సమైక్య మరింత ఆదాయం పెంచే కార్యక్రమాలపై విశ్లేషణ చేసి నివేదిక తయారు చేసుకుని చర్చించుకోవాలని ఈసీ సభ్యులకు సూచించారు.అనంతరం రోడ్డు భద్రత పైన జి ఎస్ టి రోడ్డు లైన్ కొత్తూరు కూడలిలో మానవహారం చేపట్టారు.

ఈ సమావేశములో యలమంచిలి క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ సి.హెచ్ సత్యవేణి, ఏపీఎమ్ ఎస్టర్ రాణి, త్రినిధి మేనేజర్ కరుణానిధి, ఎస్ సి జీవీ రమణ, సిసి, వివోఏలు హాజరయ్యారు.

నూతన బాధ్యతలు చేపట్టిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ పద్మావతి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఇటీవల బదిలీపై వచ్చి విధుల్లో చేరిన ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సంతోష్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ పద్మావతి నూతనంగా విధుల్లో చేరిన అనంతరం మంగళవారం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావుని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను తొలగించి అరగబెట్టుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా బయిటపడగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపీఎంపీ, బీపీఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

విశాఖ సమాచారమ్

బుధవారం 14-02-2024

మళ్ళీ తెరపైకి రైతు ఉద్యమం

బీజెపీ ప్రభుత్వానికి రైతుల తలనొప్పి మళ్ళీ ప్రారంభమైంది. ఎక్కడెక్కడి నుండో రైతులను తీసుకువచ్చి కొందరు వ్యక్తులు వారిచే ఆందోళన చేయిస్తున్నారు. గతంలో ఢిల్లీ సరిహద్దుల్లో రైతు నేత టికాయత్ నేతృత్వంలో వేలాదిమంది రైతులు రోడ్లను దిగ్బంధనం చేసి ప్రజలకు చాలా ఇబ్బందులు కలిగించారు. వీరి ఉద్యమానికి తలొగ్గి ప్రభుత్వం రెండు బిల్లులను కూడా వ్యవసాయ శాఖకు సంబంధించి ఉపసంహరించుకోవలసి వచ్చింది. ప్రభుత్వాల మొండి వైఖరికి కొన్ని బలవంతపు ప్రయోగాలకు ప్రజల నుండి తిరుగుబాటు రావడం సహజమే. ఈ తిరుగుబాటు ఉద్యమ రూపును దాల్చడం, ఉద్యమ కారులు రోజులు, నెలలు తరబడి సదరు ఉద్యమాన్ని కొనసాగించడం చాలా కష్టమైన విషయం. ఎవరో ఒకరు వెనుక ఉండి నడిపిస్తే గానీ ఇటువంటి ఉద్యమాలు విజయవంతం కావు. గత కాలపు రైతుల ఉద్యమం కొన్ని విత్తన సంస్థల ద్వారాను, ఎగుమతి దిగుమతి దారుల ద్వారాను నడిపించబడిందనే వ్యాఖ్యానాలు కూడా వినిపించగా ఉద్యమంలో కొన్ని దౌర్జన్యాలు కూడా చోటు చేసుకున్నాయి. ఉద్యమకారుల మూర్ఖపు నిరసన కారణంగా ప్రధానమంత్రి పర్యటన కూడా మధ్యలో నిలిచిపోయి వెనుదిరగవలసి వచ్చింది.

ఉద్యమాలు మన రాష్ట్రంలో కూడా చాలానే జరిగాయి. పొట్టి శ్రీరాములు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యమం జరగగా, భాషా ప్రయుక్త రాష్ట్రాల జాబితాలో 1956, నవంబరు 1వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అవతరించింది. అనంతరం 1970వ దశకంలో తెలంగాణ ఆంధ్ర విడిపోవడానికి కూడా ఒక ఉద్యమం జరిగి విఫలమైంది. చాలా కాలానికి మళ్ళీ కెసిఆర్ ప్రారంభించిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం విజయవంతమై ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ తాజాగా అంటే పదేళ్ళ క్రితం ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది. రెండు దఫాలు కెసిఆర్‌ను ఆదరించిన తెలంగాణ ప్రజలు మూడవ దఫా ఆయనను ఇంటికి పంపించారు.

ఆంధ్రప్రదేశ్‌లో అదే సమయంలో సమైఖ్యాంధ్ర ఉద్యమం జరగగా, అయితే, ఈ ఉద్యమం అధికశాతం ఆంధ్రులకు ఇష్టం లేకపోగా కొందరు నడిపించి, చివరకు విఫలమయ్యారు. ఉద్యమాలు సహజంగా న్యాయబద్ధమైనవి అయితేనే ప్రజలలో సంపూర్ణ విశ్వాసముండి వారి మద్దతు లభిస్తుంది. అత్యధికులు బాధితులైనప్పుడే మిగిలినవారు కూడా మద్దతునిస్తారు. కానీ సమైఖ్యాంధ్ర ఉద్యమం విజయం సాధించలేకపోయింది. ఎందుకంటే దాని వెనుక కొందరు పెట్టుబడిదారులు ఉన్నారనే అంశం తెరపైకి వచ్చింది.

తాజాగా రాజధాని అమరావతి ఉద్యమం నాలుగేళ్ళకు పైగా పట్టుదలగా కొనసాగుతోంది. రాజధాని రాష్ట్రానికి సంబంధించినది ఐనా భూములిచ్చిన రైతులు మాత్రమే వ్యక్తిగత నష్టం పేరుతో ఆందోళన ప్రారంభించడం వలన దానికి రాష్ట్రంలోని ఇతర ప్రజల మద్దతు లభించలేదు. సోషల్ మీడియా, ప్రభుత్వ అనుకూల మీడియా, ప్రభుత్వానికి అనుకూలమైన నాయకులు, ప్రజల కారణంగా అమరావతి ఉద్యమం రైతులకే పరిమితమైంది. ఈ ఉద్యమం వచ్చే ఎన్నికల ఫలితాలపై ఆధారపడి విజయమో లేదా విఫలమో అవ్వవచ్చు.

తమ స్వార్థంకోసం కొన్ని బలమైన శక్తులు ప్రజలలో ఆందోళనలు రేకెత్తించడం, వాటికి ఉద్యమ రూపం కల్పించడం, ఏలినంత వరకు స్వప్రయోజనాలు సాధించడం, ఒక ప్రయోగంగా మన దేశంలో చిరకాలంగా నడుస్తోంది. పొరుల వ్యక్తిగత స్వేచ్ఛ, అధికారుల లంచగొండితనం, నాయకుల సామర్థ్యం పైనే ఈ ఉద్యమాల విజయాలు, వైఫల్యాలు జరుగుతున్నాయి. వేచి చూచే ధోరణిలో ప్రభుత్వాలు ఉన్నంతవరకు కుట్రపూరిత ఉద్యమాలు రేకెత్తడం, కొనసాగడం, అందుకు కిరాయి మీడియాలు మద్దతునివ్వడం, గోరంతలను కొండతలను చేసి స్వదేశంలోను, విదేశాలలోను అబద్ధాలు ప్రచారం చేయడం, తద్వారా దేశం పరువును బజారుకీడ్చడం రివాజుగా జరిగిపోతోంది. గతంలో కడుపు కాలినవారు మాత్రమే పట్టుదలగా ఉద్యమాలు చేసేవారు. ఈ రోజు అర్థికంగా దరిద్రంలో కొట్టుమిట్టాడుతున్న మీడియా డబ్బులిస్తే ఎటువంటి ఉద్యమానికైనా విపరీతమైన ప్రచారం కల్పించే దౌర్భాగ్యం నెలకొని ఉంది. సరైన రీతిలో వాతలు పెట్టేవాడుంటేనే ఇలాంటి కృత్రిమమైన, కుట్రపూరితమైన ఉద్యమాలకు అడ్డుకట్ట పడుతుంది.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 - 204, 225 బంజారా, "ఎ" బ్లాక్, పవర్‌లైన్ ఎస్టేట్, బంజారా బంజర్ రోడ్, సెక్రి (కర్నూలు), మౌలాలి 400015, మహారాష్ట్ర. CIN నెంబర్: U65922MH2005PLC272501

డిమాండ్ నోటీస్ అండర్ సెక్షన్ 13(2) ఆఫ్ సెక్యూరిటైజేషన్ యాక్ట్ ఆఫ్ 2002

ఇందుమూలంగా, వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ దాని ప్రస్తుత కార్యాలయం ముంబై వ్యాప్తి, కింద కుణ్డాలీలకు / హామీదారులకు నోటీసు జారీ చేసింది. తనఖాదారుడు VHFCL నుండి పొందిన క్రెడిట్ సౌకర్యం యొక్క ఆలస్య మరియు మర్చిన కిస్తీలకు సంబంధించి తనఖా చట్టపు కథనం నాన్ పెర్ఫార్మింగ్ అసెట్‌గా మారాయని ఆరోపిస్తూ. సెక్యూరిటైజేషన్ మరియు సెక్షన్ 13(2) ప్రకారం వారికి నోటీసులు జారీ చేయబడ్డాయి. సెక్యూరిటీ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఆసక్తి చట్టం, 2002 ప్రకారం వారు చెల్లించాలి కిందివి వివరించాలని నోటీసులు పంపినా అంబేలుపడకపోవడం నోటీసులు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల లోపు వారికి చెల్లించాలి.

రుణగ్రహీత పేరు, మరియు రుణగ్రహీత మరియు లోన్ A/C నెం.	తేదీ మరియు మొత్తం సెక్షన్ 13(2) నోటీసుకు డిమాండ్ చేయండి. 13(2)	తనఖా యొక్క వివరణ ఆస్తి
మహారాజా హోటల్‌లు (రుద్రపూర్‌వారు), రుద్రపూర్ ఉధమ్‌పూర్ (ఉధమ్ సింగ్‌నగర్‌వారు) హామీదారు00000000091590	20-అక్టోబర్-24/ రూ.22415277/- (రూపాయి 15-అక్టోబర్-24 తరువాత బకాయి వాస్తవ వాటా)	D.No 6-79-2నుండి. Sy No. 72/4, పినగుర్రపాడ గ్రామం, గాజువాక మండ్రి, Greater పినగుర్రపాడు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, 530026. 54.05 చ.గజాలు. ఆక్షరం- పిఐఎన్ కోడ్ నెం. 531021 - కిలోమీటర్ ఆస్తి నాయకుడు, కూడ్చు - 15 అడుగుల రోడ్డు, పశ్చిమం - APIIC యొక్క సైట్

ప్రతిస్పందనను పరిష్కరి అని నోటీసు ద్వారా కర్తవ్యం తీసుకుంటున్నారు. పై మరణించిన, సహ-మరణించినవారు మరియు/లేదా వారి హామీదారులు (సమర్పించిన పత్రంలో) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు బకాయి చెల్లించమని పిలవబడతారు సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం యొక్క సంబంధిత ప్రభావం ఈ నోటీసు తేదీన 60 రోజుల గడువు మించినందున తీర్పుకు దయచేసి దయచేసి తీసుకోవడమే. పైన పేర్కొన్నవారు అనుచరి అండ్ ఎసోసియేట్స్ అడ్వకేట్ సెక్షన్ 13(2) నోటీసు జారీ చేయడం ద్వారా తెలియజేయడం జరిగింది.

తేదీ: 14.02.2024
స్థలం: విశాఖపట్నం

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

మీషో వినియోగదారులను మోసం చేస్తున్న వారిపైన చర్యలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత దేశపు అసలుసిసలైన మార్కెట్ ప్లేస్ మీషో. తమ వినియోగదారులను మోసగాళ్ళ నుండి కాపాడుటకు కట్టుబడి ఉన్నది. ఇటీవల కాలంలో మీషో బ్రాండు పేరును ఉపయోగించుకును కొందరు తమ వినియోగదారులను మోసగిస్తున్న విషయం మీషో గమనించినది. తమ విశ్వసనీయ వినియోగదారులను మోస పోకుండా కాపాడుటకు, మోసాలకు పాల్పడుతున్న వారి కార్యకలాపములు వెలికితీసినది. కొందరు మీషో బ్రాండు పేరుతో నకిలీ లాటరీ లెటర్లు సృష్టించి, ఉచితంగా కారుతో సహా ఆకర్షణీయమైన వాటిని ఆఫర్ చేస్తున్నట్లు, వినియోగదారుల కష్టార్జితం దోచుకుంటున్న సంఘటనలు ఇటీవల చోటుచేసుకోవటం జరిగినది. తమ మోసపూరితమైన కార్యకలాపములు ద్వారా అమాయకులైన మీషో వినియోగదారులను మోసం చేస్తున్న వారిని కనుగొనుటకు మీషో సంస్థ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టినది. అలాటి మోసగాళ్ళ పైన మీషో రెండు ప్రాథమిక విచారణ నివేదికలు కోలేకతా మరియు రాంచీ నగరాలలో దాఖలు చేయటం జరిగినది. ఇతర రాష్ట్రాలలోని ప్రదేశాలలో కూడ మోసగాళ్ళను కనుగొనుటకు సోదాలను నిర్వహిస్తున్నారు.

జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో విచారణ అనంతరం ముగ్గురు వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయటం జరిగినది. వారిలో ఒక బ్యాంకు అధికారి మరియు డెవలపర్ కూడ ఉన్నారు. ఇందుపైన తదుపరి విచారణ నిర్వహిస్తున్నారు. ఇదే విషయం స్థానిక డిజిటల్ వార్తా పత్రిక గణదేశ్ ప్రముఖంగా ప్రస్తావించినది. ఇదే విధంగా కోల్ కతా లోని ఉత్తర 24 పరగణాలు ప్రాంతంలో పోలీసులు దాడులు నిర్వహించి 20 జనవరి 2024న మరో నలుగురు మోసగాళ్ళను నిర్బంధించటం జరిగినది. ఈ మోసగాళ్ళను న్యాయస్థానం సమక్షంలో హాజరు పర చుటకు తగిన దర్యాప్తులు నిర్వహిస్తున్నారు.

వినియోగదారుల భద్రతకు నిబద్ధతకు కట్టుబడి , గత సంవత్సరం గౌరవనీయ ఢిల్లీ హైకోర్టు వారిని కూడ మీషో ఆశ్రయించినది. మీషో బ్రాండ్ పేరును వినియోగించి, నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించిన మోసగాళ్లపై శాశ్వతమైన నిషేధాన్ని కోరుతూ, అటువంటి నకిలీ వెబ్‌సైట్‌లను వెంటనే డీయాక్టివేట్ చేయాలని డొమైన్ నేమ్ రిజిస్ట్రార్‌లను న్యాయస్థానం ఆదేశించటం జరిగినది. అంతేకాక ఇలాటి మోసగాళ్ళపై తీవ్రమైన దర్యాప్తులను చేపట్టాలని, ఇలాటి వారికి చెందిన బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయాలని మరియు వారిపై శిక్షార్హమైన తగిన చర్యలను తీసుకోవలసినదిగా న్యాయస్థానం సైబర్ సెల్ వారిని ఆదేశించటం జరిగినది.

మీషో తమ వినియోగదారుల విశ్వాసం & భద్రతను కాపాడుటలో కట్టుబడి ఉంటుంది. అలాగే తమ వినియోగ దారులకు ఆర్థిక నష్టం కలిగించు మోసపూరిత వ్యక్తులను గుర్తించటం మరియు వారిపైన చట్టపరమైన చర్యలు చేపట్టుటకు మీషో నిరంతరం కృషి చేస్తుంది.

మీషో వినియోగదారుల భద్రతా మరియు విశ్వాసం మాకు ముఖ్యం. మా వినియోగాదారులను మోసం చేస్తున్న మోసగాల్లా చర్యలకు మేము ఏ మాత్రం భయపడము. అలాటి వ్యక్తులు పైన వేగవంతంగా మరియు చట్టపరమైన చర్యలను మేము చేపడతాము. అందుకు మేము కోర్టుకా మరియు రాంచీలలో చేపట్టిన చర్యలుప్రబల నిదర్శనం. మా వినియోగదారులను కాపాడుటకు మరియు ఇ-కామర్స్ వేదిక సమగ్రతను పరిరక్షించుటకు అవసరమైన అన్ని చర్యలను మీషో చేపడుతుంది.

" వినియోగదారు భద్రత పట్ల మా నిబద్ధతకు మీషో మా వినియోగదారులను రక్షించడానికి మరియు మా ప్లాట్‌ఫారమ్ యొక్క సమగ్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను అమలు చేయడం కొనసాగిస్తుంది".

లోపాముద్ర రావు, జనరల్ కౌన్సెల్, మీషో.

నంది ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణీ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండలంలో మేజర్ పంచాయతీ ఏటి కొప్పాక గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీనియర్ వైసీపీ నాయకులు సేనాపతి రాము చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, పెన్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లి దండ్రులు, విద్యార్థులు, ఇతర వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో ఆరోగ్య వెలుగులు నింపడమే లక్ష్యం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్ తెలిపారు. మంగళవారం నాడు మండలంలో పులపర్తి గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిడిఓ అప్పలనాయుడుతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ దేశంలోని ఎక్కడా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టలేదని, సీఎం జగన్మోహన్ రెడ్డికి పెదలంటే ఇష్టం కాబట్టే ఇంతటి మంచి కార్యక్రమం సాధ్యమైందని, గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడిగా రెండు అడుగులు ముందుకు వేసి ఆరోగ్యశ్రీని పటిష్టం చేశారని, 3256 వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. తాజాగా ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టపట్టు తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి వైద్యుల సూచనల మేరకు వైద్య కిట్లను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిబ్బంది దేవిశ్రీ ప్రసాద్, వైద్య సచివాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మండల వైసీపీ కన్వీనర్ కొల్లి శ్రీనాథ్, వైసీపీ సీనియర్ నాయకులు మర్రి రాజు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

పార్వతీపురం/జియ్యమ్మవలస, (విశాఖ సమాచారమ్): ప్రజారోగ్యం దృష్ట్యా గ్రామీణ స్థాయిలోనే అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజలో అవగాహన పెంపొందించాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన మండలంలో అల్లువాడలో ఎస్సిపి, రావాడ, రామభద్రపురం పిహెచ్సి, చినమేరంగి సిహెచ్సిలో ల్యాబ్‌లను మంగళవారం తనిఖీ చేశారు. అల్లువాడలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో రోగులకు నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు, పరీక్షలను ఆయన పరిశీలించారు. అక్కడ దీర్ఘ కాలిక రోగులతో ఆయన మాట్లాడి వారి ఆరోగ్య పరిశీలన చేశారు. మీ గ్రామంలోనే అన్ని రకాల మందులు, పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువు,ఎత్తు ఆరోగ్య వివరాలు నమోదు రికార్డులు తనిఖీ చేసి తగు సూచనలు చేశారు.పిల్లల బరువును స్వయంగా పరిశీలించారు. అనంతరం డాక్టర్ జగన్ మోహనరావు ఆర్ఆర్ పురం పిహెచ్సిలో ల్యాబ్ పరీక్షలు, ఒపి వివరాలు పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి వారి ఆరోగ్య సమస్యను తెలుసుకున్నారు. ప్రతీ రోజూ వైద్య పరీక్షల నిమిత్తం పలు ఆరోగ్య సమస్యలతో ఉన్నవారు పిహెచ్సికి వస్తుంటారు. వారి సమస్యలను స్పష్టంగా తెలుసుకొని తగు చికిత్స అందజేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. గర్భిణీల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ల్యాబ్ రికార్డులు తనిఖీ చేశారు. అదే విధంగా చినమేరంగి సిహెచ్సిలో ల్యాబ్ పరీక్షల రికార్డులు తనిఖీ చేసి ప్రతీ రోజూ చేపడుతున్న జ్వర నిర్ధారణ పరీక్షలు, నివేదికలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాల్లో, క్షేత్ర స్థాయిలో మలేరియా, డెంగ్యూ జ్వరాలు గుర్తిస్తే వెంటనే చికిత్స అందజేసే వివరాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శంకర్, డాక్టర్ జగదీష్, ఏఎంఓ సూర్యనారాయణ, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఆర్బికె, సచివాలయ భవనాలు ప్రారంభించిన డిప్యూటీ సిఎం

పార్వతీపురం మన్యం/మక్కువ (విశాఖ సమాచారమ్): మక్కువ మండలంలో రైతు భరోసా కేంద్రం, సచివాలయం భవనాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర మంగళ వారం ప్రారంభించారు. మక్కువ మండలం నరాయి వలస గ్రామంలో రైతు భరోసా కేంద్రంను., సరాయివలస, పనసభద్ర, చప్ప బుచ్చుపేట గ్రామాల్లో సచివాలయాల నూతన భవనాలు ప్రారంభించారు. గ్రామాలకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రిని గ్రామస్తులు సాంప్రదాయ నృత్యాలతో ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ కావడానికి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారని చెప్పారు. రైతుల చెంతకు విత్తనాలు, ఎరువులు అందుటకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. అధునాతన వ్యవసాయం చేయుటకు డ్రోన్లను అందించుటకు చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా జిల్లాలో 12 మందికి డ్రోన్లు ఉపయోగించడంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ఇళ్ళ రిజిస్ట్రేషన్ లను చేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చారని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మావుడి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

పేర్లకు పోదాం-ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుందాం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ ఆదేశాల మేరకు మూడు రోజులుగా నిర్వహించిన "పల్లెకు పోదాం" అనే కార్యక్రమంలో ప్రజలన్నుందన పై హర్షం వ్యక్తం చేశారు బీజేపీ శ్రేణులు. అధ్యక్షుడు శ్రీనివాసరావు ఇదే ఉద్దేశంలో రానున్న ఎన్నికలు దృష్టి పెట్టుకొని మళ్లీ కూడా ప్రజా పోరు యాత్ర -2 కార్యక్రమంలో ప్రజల్లోకి వెళ్లి మోదీ చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాలను ఏవరిస్తూ స్థానిక ప్రభుత్వాలు చేస్తున్న అవినీతి పై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలు "అర్హులైన" అందరికీ కూడా స్థలాలు చేరలేదని తమ దృష్టికి వచ్చిందని, దానిపై పోరాటం చేస్తామని తెలిపారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో అరకు ఎంపీ పై "పల్లెకు పోదాం" అనే కార్యక్రమంలో చాలా విశ్లేషణ వచ్చిందని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి కన్వీనర్ సొండి సంజిబి మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

నానబెట్టిన జీలకర్రతో ఆశ్చర్యకర లాభాలు

ప్రతి వంటింట్లో సాధారణంగా కనిపించే సుగంధ ద్రవ్యాలలో జీలకర్ర ఒకటి. దీన్ని రుచిని పెంచేందుకు అనేక వంటకాల్లో ఉపయోగిస్తారు. అయితే శతాబ్దాల నాటి ఈ మసాలాలో రుచితో పాటు మరెన్నో ఔషధ లక్షణాలు ఉన్నాయని మీకు తెలుసా? జీలకర్ర దాని ఆరోగ్య ప్రయోజనాల కారణంగా అనేక సాంప్రదాయ ఔషధాలలో ఉపయోగిస్తున్నారు. అంతే కాకుండా ఉదయాన్నే పరగడుపున నానబెట్టిన జీలకర్ర నీరు తాగితే అనేక ప్రయోజనాలను ఉన్నాయంటున్నారు అయుర్వేద ఆరోగ్య నిపుణులు.

జీలకర్రలో సహజంగా విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని, జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. అంతేకాదు, ఈ మసాలాలో ఇనుము వంటి ఖనిజాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో ఆక్సిజన్ ప్రసరణకు సహాయ పడటమే కాకుండా, ఎముకల ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. జీలకర్ర బరువు నిర్వహణపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది జీవక్రియ, కొవ్వు ఆక్సీకరణను మెరుగు పరచడంలో సహాయపడుతుంది.

జీలకర్ర నీటిని తాగడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. జీలకర్రలో అధిక ఫైబర్ కంటెంట్ మరియు పోషకాలు ఉండటం దీనికి కారణం. ఇది సహజంగా ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. జీలకర్ర జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని వేగవంతం చేసే సమ్మేళనాలను కలిగి ఉంటుంది. మెరుగైన జీర్ణక్రియతో పాటు, పోషకాలను గ్రహించడంలో సహాయ పడుతుంది. నానబెట్టిన జీలకర్రను ఉదయాన్నే తింటే జీర్ణవ్యవస్థ రోజంతా చురుగ్గా ఉంటుంది. జీలకర్ర నీటిలో యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా, ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తాయి.

ఈ రకం చీజ్ ఎముకలు, కండరాలు, గుండెకు మంచిది

పార్మేసాన్ చీజ్. దీనిని పర్మిజియానో-రెగ్గియానో అని కూడా పిలుస్తారు. పార్మేసాన్ ఇటాలియన్ చీజ్. దీన్ని ఆవు పాలతో తయారు చేస్తారు. ఇది లేత పసుపు రంగులో, నట్టీ ఫ్లేవర్‌లో దేస్గీగా ఉంటుంది. దీన్ని సంక్లిష్టమైన ఏజింగ్ ప్రాసెస్‌లో తయారు చేస్తారు. పార్మేసాన్ చీజ్ 36 నెలల వరకు నిల్వ ఉంటుంది. పార్మేసాన్ చీజ్‌లో పోషకాలూ పుష్కలంగా ఉంటాయి. దీనిలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అంతే కాదు, దీనిలో విటమిన్ ఏ, బి 12 కూడా మెండుగా ఉంటాయి. పార్మేసాన్ చీజ్ మన డైట్‌లో యాడ్ చేసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో తెలుసుకుందాం.

పోషకాలు అధికంగా ఉంటాయి

పార్మేసాన్ చీజ్‌లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. దీనిలో ప్రొటీన్లు, విటమిన్ A, B12 వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు ఎముకలను దృఢంగా ఉంచుతాయి. అంతేకాదు బలమైన కండరాలు, నరాల పనితీరుకు తోడ్పడతాయి.

ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటాయి..

పార్మేసాన్ చీజ్ మన డైట్‌లో చేర్చుకుంటే ఎముకలు, దంతాలు బలంగా ఉంటాయి. దీనిలో అధికంగా ఉండే కాల్షియం కంటెంట్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ముప్పును తగ్గిస్తుంది.

జీర్ణక్రియకు తోడ్పడుతుంది

పార్మేసాన్ చీజ్‌లో జీర్ణక్రియలో సహాయపడే, పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన పేగు కదలికలను కూడా ప్రోత్సహిస్తుంది.

బరువు కంట్రోల్‌లో ఉంచుతుంది

పార్మేసాన్ చీజ్‌లో ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు మీ కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. మీరు అతిగా ఆహారం తీసుకోకుండా నిరోధిస్తాయి. తద్వారా మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది

పార్మేసాన్ చీజ్‌లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ వంటి పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇన్ఫెక్షన్స్, అనారోగ్యాలతో పోరాడటానికి సహాయ పడతాయి.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది

పార్మేసాన్ చీజ్‌లో సోడియం తక్కువగా ఉంటుంది. అంతేకాదు, ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్, గుండెకు మేలు చేసే కొవ్వులు పుష్కలంగా లభిస్తాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి, హృదయ సంబంధ సమస్యల ముప్పును తగ్గిస్తాయి.

కండరాల పెరుగుదల, మరమ్మత్తుకు మద్దతు ఇస్తుంది

పార్మేసాన్ చీజ్‌లోని హై క్వాలిటీ ప్రొటీన్ కండరాల పెరుగుదల, మరమ్మత్తు, పునరుద్ధరణకు అవసరమైన అమైనో యాసిడ్స్‌ను అందిస్తుంది.

మెదడు పనితీరు మెరుగుపరుస్తుంది

పార్మేసాన్ చీజ్‌లో ఉండే ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. ఏకాగ్రత, అభిజ్ఞా పనితీరును ప్రోత్సహిస్తాయి. పార్మేసాన్ చీజ్‌లో పుష్కలంగా ఉండే సెరోటానిన్ అమైనో యాసిడ్స్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

కిడ్నీ, గుండె, మెదడు సమస్యలకు ఒకే ఒక్క దివ్యౌషధం

చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అనారోగ్యంతో ఉన్న ఏ రోగికి అయినా దానిమ్మ మేలు చేస్తుంది. రక్తహీనత, బలహీనతలకు దివ్యౌషధంగా పనిచేస్తుంది. దానిమ్మ గింజలు లేదా దానిమ్మ రసం రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. పిల్లలు, వృద్ధులు దానిమ్మ గింజలు నేరుగా తినలేరు. వారు రోజువారీ ఆహారంలో కనీసం ఒక గ్లాసు దానిమ్మ జ్యూస్ ఉండేలా చూసుకోవాలి. దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాకుండా శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో కూడా సహాయపడుతుంది.

దానిమ్మ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయ పడుతుందని వివిధ అధ్యయనాలు నిరూపించాయి. ఇది రక్తపోటును కూడా నియంత్రిస్తుంది. శరీరంలో రక్త ప్రసరణను పెంచుతుంది. ఫలితంగా, గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

శారీరక బలహీనత, రక్తహీనతతో సహా వివిధ సమస్యలకు దానిమ్మ ఇంటి నివారణిగా ఉపయోగబడుతుంది. అంతేకాకుండా, దానిమ్మలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కాబట్టి దానిమ్మ రోజూ ఆహారంలో తీసుకుంటే జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు.

దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ రసాన్ని రోజూ తీసుకోవడం వల్ల క్యాన్సర్ ముప్పు తగ్గుతుందని వివిధ అధ్యయనాలు వెల్లడించాయి. దానిమ్మ రసం మూత్ర పిండాల్లో కాల్షియం, ఆక్సలేట్లు, ఫాస్ఫేట్ల సాంద్రతను పెంచుతుంది. దానిమ్మ రసాన్ని రోజూ తీసుకోవడం వల్ల కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే అవకాశాలు తగ్గుతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి.

దానిమ్మలో పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి పనితీరును మెరుగుపరుస్తాయి. అందుకే చాలా మంది క్రీడాకారులు వ్యాయామం తర్వాత అలసటను తగ్గించుకోవడానికి దానిమ్మ రసాన్ని తీసుకుంటారు. దానిమ్మ జ్యూస్ కండరాల సామర్థ్యాన్ని పెంచడానికి కూడా సహాయపడుతుంది. అందుకే పిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారు దానిమ్మ రసం తాగమని వైద్యులు సూచిస్తుంటారు. దానిమ్మలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. మెదడు కణాలను సజీవంగా ఉంచడంలో సహాయపడతాయి. దానిమ్మ తినడం వల్ల అల్జీమర్స్, పార్కిన్సన్స్ అవకాశాలను తగ్గిస్తుంది.

పిల్లలు ప్రతి దానికీ అలుగుతున్నారా? అయితే ఈ టిప్స్ ఫాలో అవ్వండి



కొంతమంది పిల్లలు వాళ్లు అనుకున్నది జరగకపోతే అలుగుతుంటారు. వాళ్లకు నచ్చిన పనులు కచ్చితంగా జరగాలనే ఆలోచనలో ఉంటారు. అవి జరగకపోతే మంకుపట్టు పట్టి కూర్చుంటారు. ఒక్కోసారి పెద్దల మాటకూ ఎదురు చెబుతారు. కొన్ని సార్లు కోప్పడుతుంటారు. చిన్నగా ఉన్నప్పుడు వారి ప్రవర్తన నవ్వు తెప్పించినా పెద్దైన తర్వత వాళ్లను కంట్రోల్ చేయడం కష్టం అవుతుంది. మీ చిన్నారి కూడా ప్రతిదానికీ అలుగుతుంటే వాళ్లను నార్మల్ చేయడానికి కొన్ని టిప్స్ సహాయపడతాయి.

మీరు లొంగొద్దు

ఎప్పుడైనా పిల్లలు తాము అడిగింది ఇవ్వాల్సిందేనని మొండిగా ఉంటే 'అయ్యో చిన్నపిల్లలు అని వాళ్లు అడిగిన ప్రతి దానికీ సరే అంటుంటారు తల్లిదండ్రులు. ఓ సారి మీరు అంగీకరించడం మొదలుపెడితే వారు దాన్ని అలుసుగా తీసుకునే ప్రమాదం ఉంది. వారికి మేలు జరగని విషయాలైతే నో చెప్పడానికి అస్సలు మొహమాట పడొద్దు. ఈ సమయంలో మధ్యే మార్గంగా రాజీకి తీసుకురండి. దానికి ప్రత్యామ్నాయాన్ని చూపించి ఎంచుకోమనండి. ఎందుకంటే వారికి కష్టం విలువ తెలియడమే కాదు సర్దుబాట్లూ అర్థం కావాలి.

కోపం తగ్గించండి

పిల్లల కోపాన్ని తగ్గించాలన్నా, దాని తీవ్రత వారిపై ప్రతికూలంగా పడకుండా ఉండాలన్నా ఆగ్రహాన్ని ఎలా అదుపు చేసుకోవాలో వారికి నేర్పండి. ఉద్రేకంలో ఇతరులను తిట్టడం, వస్తువులు పగలకొట్టడం, వదంతులు వ్యాపింప చేయడం, తిండి తినకపోవడం వంటివి చేయకుండా చూడాలి.

ఆ విషయాలు చెప్పండి

విలాసాలకూ, సౌకర్యాలకూ తేడా చెప్పండి. వారికేది కావాలో ఎంచుకునే అవకాశాన్ని వారికే కల్పించండి. దాని బట్టే వారికి కొంత క్రమను అప్పజెప్పి నచ్చిం కానుకగా ఇవ్వండి. ఇలా చేస్తే నచ్చిన వస్తువు కోసం మంకు పట్టు పట్టరు.

ప్రేమగా మాట్లాడండి

క్రమశిక్షణ పేరుతో ప్రతి చిన్నదానికీ పిల్లలకు పనిష్మెంట్ ఇవ్వడం మంచిది కాదు. అది వారిలో మొండితనాన్ని పెంచుతుంది. తల్లిదండ్రులేది చెప్పినా వ్యతిరేకంగా ఆలోచిస్తారు. మంచి ప్రవర్తన, సమయపాలనపై అవగాహన కలిగించాలి. ప్రేమగా, మృదువుగా మాట్లాడితేనే పిల్లలు వింటారు.

చిగుళ్ల వాపు వేధిస్తోందా?

చిగుళ్ల వాపు. ఇది చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్య. చిగుళ్ల వాపు కారణంగా చిగుళ్ల నుంచి రక్తం కారటం, నొప్పి వంటి సమస్యలు వేధిస్తూ ఉంటాయి. పోషకాహార లోపం, వైరల్ ఇన్ఫెక్షన్, ఔషధాల దుష్ప్రభావాలు, హార్మోన్ల అసమతుల్యత వంటి కారణాల వల్ల చిగుళ్ల వాపు సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఇన్ఫెక్షన్ చిగుళ్ల కిందికి వ్యాపిస్తుంది. క్రమంగా ఎముక కూడా ఇన్ఫెక్షన్‌కు గురవుతుంది. చిగుళ్ల వాపును తగ్గించడానికి, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచడానికి కొన్ని ఇంటి చిట్కాలు సహాయపడతాయి.

ఉప్పునీరు పుక్కిలించండి గోరువెచ్చని నీటిలో కొద్దిగా కళ్లుప్పు వేసి రోజుకు రెండు నుంచి ఐదుసార్లు పుక్కిలిస్తే చిగుళ్ల వాపు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉప్పు నీళు నోటిలోని బ్యాక్టీరియాను నాశనం చేయడానికి సహాయ పడుతుంది, చిగుళ్ల వాపును తగ్గిస్తుంది.

ఆయిల్ పుల్లింగ్ నోటిలోని హానికరమైన క్రములు వంటి నొప్పి, చిగుళ్లకు సంబంధించిన వ్యాధులు, నోటి దుర్వాసనకు కారణం అవుతాయి. ఆయిల్ పుల్లింగ్ ప్రక్రియ ఇలాంటి బ్యాక్టీరియాను సమూలంగా నాశనం చేయగలదని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. చిగుళ్లలో వాపు ఉన్నవారు ఆయిల్ పుల్లింగ్‌తో ఉపశమనం పొందవచ్చని నిపుణులు అంటున్నారు. మీరు ఆయిల్ పుల్లింగ్‌కు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. కొబ్బరి నూనెలోని యాంటీమైక్రోబయల్ లక్షణాలు నోటిలోని బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. ఆయిల్ పుల్లింగ్ చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.

పసుపు పేస్ట్ పసుపులో కర్క్యుమిన్ ఉంటుంది, దీనిలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చిగుళ్ల వాపును తగ్గించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. పసుపు పొడిలో నీళ్లు వేసి పేస్టులా తయారు చేసుకోండి. ఈ పేస్ట్‌తో మీ చిగుళ్లపై సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత వేడి నీటితో శుభ్రం చేసుకుంటే నొప్పి తగ్గుతుంది. పసుపులోని ఔషధ గుణాలు మంటను తగ్గిస్తాయి, చిగురువాపు నుంచి ఉపశమనం ఇస్తాయి.

బేకింగ్ సోడా బేకింగ్ సోడా చిగుళ్ల మంటను తగ్గించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. చిగుళ్ల వాపు, మంటను తగ్గించడానికి బేకింగ్ సోడాలో నీళ్లు పోసి పేస్టులా తయారు చేసుకోండి. ఈ పేస్ట్‌ను ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయండి. దీన్ని కొంచెసేపు ఉంచి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోండి. ఇలా రోజు చేస్తుంటే చిగుళ్ల వాపు నుంచి ఉపశమనం పొందవచ్చు.

లవంగాలతో లవంగాల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రిస్తాయి. నాలుగు లవంగాలు తీసుకుని పొడిచేసి దూదితో నొప్పి ఉన్న చోట అద్దాలి. ఆ తర్వాత వేడి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తే చిగుళ్ల వాపు తగ్గుతుంది.

ఉసిరి ఉసిరిలో విటమిన్ సి విటమిన్ పుష్కలంగా ఉంటుంది. గ్లాసు నీటిలో చెంచా ఉసిరిపొడి వేసుకుని తాగితే చిగురు వాపు నుంచి ఉపశమనం కలుగుతుంది.

హైబీపీ కంట్రోల్‌కు డైట్‌లో ఈ మినరల్స్

ప్రపంచ జనాభాలో 30 శాతానికి పైగా హైబీపీతో బాధపడుతున్నారని కొన్ని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంతేకాదు, ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మరణాలకు హైపర్‌టెన్షన్ కారణం అవుతుంది. రోజు దాదాపు ముప్పై వేల మంది దానివల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. హైపర్‌టెన్షన్ గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల వ్యాధులు, చూపు కోల్పోవడం, మానసిక సమస్యలకు దారితీస్తుంది. వీటిని దృష్టిలో ఉంచుకుని హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవడం చాలా ముఖ్యం. హైబీపీని కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మన ఆహారంలో కొన్ని పోషకాలు ఖచ్చితంగా చేర్చుకోవాలని నిపుణులు అంటున్నారు.

పొటాషియం

పొటాషియం బ్లడ్‌ఫ్రెజర్ బెస్ట్‌ఫ్రెండ్ అని చెప్పొచ్చు. పొటాషియం రక్తనాళాల గోడలు, కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. నాడులను, కండరాలను నియంత్రించటానికి తోడ్పడుతుంది. పొటాషియం హైపర్‌టెన్షన్‌ను తగ్గిస్తుంది, కండరాల తిమ్మిరిని తగ్గించడానికి తోడ్పడుతుంది. పొటాషియం కండరాలు, గుండె సంకోచాలను కూడా నియంత్రిస్తుంది. రక్తంలోని పొటాషియం గుండె వేగాన్ని క్రమబద్ధీకరించడంలో సహాయ పడుతుంది. హార్ట్‌బీట్‌ను క్రమ బద్ధీకరించడానికి పొటాషియం తోడ్పడుతుంది. పొట్టుతీయని ధాన్యాలు, మాంసం, చిక్కుళ్లు, పండ్లు, కూరగాయల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ముఖ్యంగా అరటిపండు, చిలగడదుంపలు, ప్రూనే, ఆప్రికాట్లలో పొటాషియం మెండుగా ఉంటుంది.

హైపర్‌టెన్షన్ ఎన్ని రకాలో తెలుసా? ఆ స్టేజ్‌లో ఉంటే హార్ట్ ఎటాక్ ముప్పు ఉంది!

మెగ్నీషియం..

మెగ్నీషియం బ్లడ్ ప్రెజర్, బ్లడ్ షుగర్, కండర పనితీరు, నరాల పనితీరును నియంత్రిస్తుంది. మెగ్నీషియం శక్తితోపాటు, ప్రశాంతంగా నిద్రపట్టేలా తోడ్పడుతుంది. ఇది శరీరంలోని నరాలు, కండరాల పనితీరును నియంత్రిస్తుంది. హార్ట్‌బీట్ సమంగా ఉంచుతుంది. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మీ డైట్‌లో మెగ్నీషియం రిచ్ ఫుడ్స్ తీసుకోండి. గుమ్మడి గింజలు, బచ్చలికూర, బాదంపప్పు, జీడిపప్పు, ఆకుకూరలు, పాలు, డార్క్ చాక్లెట్, చిక్కుడు, బీన్స్, సోయా, అవకాడో పండ్లు, పప్పు దినుసులు, కాయధాన్యాలు, అరటిపండు, సోయాపాలు, కొన్ని రకాల చేపల్లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది.

కాల్షియం

కాల్షియం కేవలం ఎముకలు, దంతాల ఆరోగ్యానికే కాదు కండరాలు, నాడులు సక్రమంగా పనిచేయటానికి, గుండె నార్మల్‌గా కొట్టుకునేలా చేయడానికి సహాయపడుతుంది. కాల్షియం సమృద్ధిగా పొందడానికి డైరీ డిలైట్స్, ఫ్యాట్టీ ఫుడ్స్, ఆకుకూరలు, చియా సీడ్స్, బాదం, అంజీర్ వంటి ఫుడ్స్ మీ డైట్‌లో చేర్చుకోండి.

మునగ ఆకులలో పోషకాలు

మునగాకు. ఇవి ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుంది. అంతేకాదు మునగ పూలు, మునగ కాయలు ఆరోగ్యపరంగా మేలు చేస్తాయి. మునగాకుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.

మునగాకు రసం నేత్ర రోగాలను, వాత, పైత్య దోషాలను, విషాలను హరిస్తుంది.

మునగాకు సూప్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది కానీ వారానికి ఒకట్రెండు సార్లు కంటే మించి తాగరాదు.

మునగాకు సూప్ ఉదయాన్నే పరగడుపున ఎట్టి పరిస్థితుల్లో తాగరాదు.

లేత మునగ ఆకు కూర వండుకుని తింటుంటే పురుషులకు శక్తినిస్తుంది.

మునగ కాయలు, ఆకులు కూరగా చేసుకుని తింటే స్త్రీలకు శరీరంలో చెడునీరు తొలగుతుంది.

మునగ ఆకు రసాన్ని గర్భిణీ స్త్రీలు, పిల్లలు తాగరాదు.

మునగాకు, వసకొమ్ము, వాము సమంగా కలిపి దంచి నూనెలో ఉడకబెట్టి గాయాలకు, దెబ్బలకు కడితే మానుతాయి.

ప్రత్యేకహోదా విభజన హామీలు ముగిసిన అధ్యాయాలు కావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్వార్థం కోసం ముగింపబడిన అధ్యాయాలు ప్రజా ఉద్యమాల ద్వారా అందరం కలిసి నిజిని సాధించుకుందాం, మన సత్తాని తెలియచేద్దాం.

2014వ సంవత్సరములో అన్ని పార్టీలు ఇచ్చిన ఎనకిసీలతో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించి కొత్తగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఈ విభజన సమయంలో కొత్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని విభజన చట్టం గురించి జరుగుతున్న చర్చల సందర్భంగా రాజ్యసభలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఐదు సంవత్సరాలు ఇవ్వాలని ప్రతిపాదించగా, అప్పుడు ప్రతిపక్షంలో వున్న భారతీయ జనతాపార్టీ ఐదు సంవత్సరాలు సరిపోదు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు ఇవ్వాలి అని ప్రతిపాదించింది. కానీ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ప్రత్యేక హోదా గురించి ఎక్కడా ప్రస్తావించలేదు.

తరువాత ప్రత్యేక హోదా గురించి ఎవడు మాట్లాడనూలేదు కానీ అప్పటినుండి ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి పోరాటం కొనసాగిస్తూనే వుంది. ఆ తరువాత 2014 ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ వారి వారి మ్యానిఫెస్టోలలో ప్రత్యేక హోదా ఇస్తాము అని నమ్మబలికారు. 2014 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం, భారతీయ జనతాపార్టీ, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పడింది. సమయంలో కేంద్రంలో ఎన్నికైన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, ప్రత్యేక హోదా ఇవ్వలేము, ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని ప్రకటించగా దానికి రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం వంత పాడింది. అప్పుడు ప్రత్యేక హోదా వద్దు, ప్యాకేజి ముద్దు అని ఎవరైతే ప్రత్యేక హోదా కోసం వీధులోకి వచ్చి ఉద్యమాలు చేశారో, వారిపైన కేసులు నమోదు చేయడం కూడా జరిగింది.

కొన్ని రోజుల్లోనే ప్యాకేజి వద్దు, ప్రత్యేక హోదానే రావాలి అని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకొని, కేంద్ర ప్రభుత్వంపై తెలుగుదేశం, వైసిపి రెండు పార్టీలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ అవిశ్వాస తీర్మానం వీగిపోతుందని తెలిసి కూడా ప్రజలను మధ్య పెట్టడానికి మాత్రమే వేసిన ప్రహసనం అని అందరికి తేటతెల్లమైంది.

మరలా 2019లో ఎన్నికలు వచ్చాయి, ప్రత్యేక హోదానా అన్ని పార్టీలు న్యూనిఫెస్టోలో మరలా పొందు పరిచాయి. ప్రచార సమయంలో జగన్ మోహన్ రెడ్డి, 25 ఎం.పిలను ఇవ్వండి, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని తెలిపారు. ఇది నమ్మి ప్రజలు ఆ పార్టీకి చెందిన 23 ఎం.పిలను గెలిపించారు. కాని ప్రధానమంత్రితో జరిగిన తొలి భేటి తర్వాత ముఖ్యమంత్రి హోచాలో జగన్ మోహన్ రెడ్డి కేంద్రంలో వున్న పార్టికి ఎక్కువ ఎం.పిలు వున్నారు. కాబట్టి మన అవసరం వారికి లేదు, వారికి 250 ఎం.పి.లు వచ్చి వుంటే అప్పుడు మన అవసరం వారికి వుండేది. అందువల్ల రాబోయే భేటీలలో ప్రధానమంత్రి గారిని సార్ మా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వండి అని విన్నపం చేసుకోగలను కాని వారిని శాసించలేను అని సెలవిచ్చారు. దీనితో ప్రజలలో ప్రతేక హోదా ఎప్పటికీ రాదు అన్న నిరుత్సాహక అభిప్రాయాన్ని తీసుకు వెళ్ళాడు. కానీ ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి తన పోరాటాన్ని కొనసాగిస్తూనే వచ్చింది. గత 5 సంవత్సరాలలో నాలుగుసార్లు ప్రత్యేక హోదా తీసుకురాగలిగే అవకాశాలు మన ప్రజా ప్రతినిధులకు వచ్చాయి.

1. 2019వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం సిటిజెన్షిప్ అమెండ్మెంట్ యాక్ట్ (సిఎఎ) ప్రవేశపెట్టినప్పుడు ఆ చట్టం ఆమోదింపబడటానికి కేంద్ర ప్రభుత్వానికి రాజ్యసభలో తగినంత బలం లేని సందర్భంలో మన రాష్ట్రంలోని రెండు పార్టీలు అంటే తెలుగుదేశం మరియు వై.సి.పి.లు కేంద్రం మీద ప్రత్యేక హోదా కోసం ఒత్తిడి తీసుకురావడానికి అది సరియైన సమయం అని తెలిసికూడా ఉద్దేశ పూర్వకంగా ఆ బిల్లుకు మద్దతు ఇవ్వడం జరిగింది.

2. 2021వ సంవత్సరంలో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా మరి ఒకసారి కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావడానికి అవకాశం వచ్చింది. అప్పుడు కూడా ఈ రెండు పార్టీలు భారతీయ జనతాపార్టీ అడగకముందే మీ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నామని ప్రత్యేక హోదా సాధనపట్ల శ్రద్ధ చూపించకుండా పైవారి మెప్పు సంపాదించడం కోసం పోటీలు పడ్డాయి.

3. ఆ తరువాత జరిగిన ఉప రాష్ట్రపతి ఎన్నికలలో కూడా ఇదే నిర్మొయతను రెండు పార్టీలు ప్రదర్శించాయి.

4. 2023 ఆగష్టు నెలలో ఢిల్లీ ప్రభుత్వ ఉద్యోగుల నియామక బిల్లు సందర్భంగా మరలా ప్రత్యేక హోదా సంపాదించుకోవడానికి దొరికిన అద్భుత అవకాశాన్ని ఉద్దేశపూర్వకంగా వదిలేశారు. ఈ విధంగా అన్ని పార్టీలు కలిసి ప్రత్యేక హోదా సాధన విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల్ని మోసం చేశారు. ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు.

మన రాష్ట్రంలో ఉన్న పార్టీలు, ప్రభుత్వాలు పైన పేర్కొన్న విధంగా ప్రవర్తిస్తే, కేంద్ర ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘం అంటే ఫైనాన్స్ కమిషన్ వారు ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన అవసరం లేదు అన్న కుంటిసాకును నెపంగా తీసుకున్నారు. దానితో ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమేనని వారు వెల్లడించడం జరిగింది, మన వాళ్లు తలఊపడమూ జరిగింది. కానీ 15వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఎన్.కె. సింగ్ రాసిన "పొర్టెట్స్ ఆఫ్ పవర్" అన్న పుస్తకంలో వారు ప్రత్యేక హోదా ఇచ్చే అధికారం ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి ఉందని స్పష్టంగా తెలియచేశారు. అదేవిధంగా కేంద్ర ఆర్థిక మంత్రి వారు పాండిచ్చేరి ఎన్నికల సందర్భంగా భారతీయ జనతాపార్టీని అధికారంలోకి తెస్తే పాండిచ్చేరికి రెండు లక్షల ఉద్యోగాలు మరియు ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించారు. మరి అప్పుడు 14వ ఫైనాన్స్ కమిషన్ కుంటిసాకు గుర్తుకు రాలేదా?

తూర్పులో వైసిపి జెండాని ఎగురవేస్తాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజకవర్గంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు నిరాజనాలు పలుకుతున్నారు. 38వ రోజు మంగళవారం విశాఖ స్థానిక జీవీఎంసీ 22వ వార్డ్ మంగాపురం కాలనీ, రాజీవ్ నగర్ ప్రాంతాలలో విశాఖ స్థానిక జీవీఎంసీ 22వ వార్డ్ వైసిపి వార్డు ఇన్చార్జి పీతల గోవిందుతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.

ఎంవివికి స్థానికులు ప్రజలు అడుగడుగునా పూలమాలలు వేస్తూ హారతులు పట్టారు. అదే విధంగా వాడ వాడలా గడపగడపకు వెళ్లి స్థానిక మౌలిక వసతుల సమస్యలను గౌరవనీయులు ఎంవివి సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు మొదలుకొని నిర్వహించిన 38వ రోజు పాదయాత్రలో భాగంగా ప్రజలు దారి పొడుగునా నీరాజనాలు పలికారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలే ధ్యేయంగా వాటిని పరిష్కారి దిశగా ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అని, రానున్న కాలంలో మరల ఆంధ్ర రాష్ట్రానికి ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మళ్లీ ఆయనను ముఖ్య మంత్రిగా ఆశీర్వదించాలని వెల్లడించారు. ప్రతి ప్రాంతంలో ప్రతి వీధి వీధికి పాద యాత్రగా వెళ్లి వారి సమస్యలను వెంటనే సత్వర పరిరక్షణ కోసం ఎల్లవేళలా ప్రజలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఒమ్మి అప్పారావును ఎం.వి.వి. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు వైఎస్సు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

ట్రాగునిటీ బోర్ ప్రారంభించిన జడ్పీటీసీ దాండ రాంబాబు



రావికమతం, (విశాఖ సమాచారమ్): బుచ్చయ్య పేట మండలం విజయ రామ రాజు పేట గ్రామంలో చోడవరం శాసన సభ్యులు ధర్మశ్రీ ఆదేశాలతో చెర్వు మహంతి సహాయ సహకారాలతో హైస్కూల్ ప్రాంగణంలో త్రాగునీటి బోర్ పనులుకి బుచ్చయ్య పేట జడ్పీటీసీ, జిల్లా జడ్పీటీసీ ఫోరమ్ అధ్యక్షులు దొండ రాంబాబు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాల్లాపు విజయ కుమార్, వార్డ్ మెంబెర్స్, గ్రామ నాయకులు స్కూల్ చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీవితం

సాయంకాలం ఐదు గంటలు అయింది. ఆ పల్లెటూర్లో ఉండే సోమయాజులు గారి ఇల్లంతా హడావిడిగా ఉంది. నడవలో వేసిన కుర్చీల్లో సోమయాజులు గారు కుటుంబం ఒకవైపు పెళ్ళికొడుకు రమేష్ కుటుంబం ఒకవైపు కూర్చుని మాట్లాడుకుంటున్నారు. అమ్మాయికి అబ్బాయికి అబ్బాయికి అమ్మాయి నచ్చారు. కట్టు కానుకలు వద్దని ముందుగానే చెప్పారు మగ పెళ్లి వారు. ఇంక పెళ్లికి సంబంధించిన విషయాలు మాట్లాడుకోవడమే తరువాయి.

సోమయాజులు గారు తూర్పుగోదావరి జిల్లాలో కాజులూరు మండలంలో ని పల్లిపాలెం స్కూలు హెడ్మాష్టర్గా పనిచేస్తున్నారు. ఆయనకు ఒకర్తె అమ్మాయి. అమ్మాయి పేరు వైదేహి. అచ్చు తెలుగు వారి పిల్లలా ఉంటుంది. డిగ్రీ చేసిన తర్వాత బీఈడీ కంప్లీట్ చేసి టీచర్ గా అక్కడ దగ్గరగా ఉన్న స్కూల్లోనే పనిచేస్తోంది. సోమయాజులు గారికి ఇంకా 5 సంవత్సరాలు సర్వీసు ఉంది. ఊరిగా పిల్లకు పెళ్లి చేస్తే రిటైర్మెంట్ అయిన తర్వాత బాధ్యతలు ఉండవని ఆయన ఆలోచన.

అయితే పెళ్లి సంబంధాలు చూసేటప్పుడు ఈడు జోడు చూడాలంటారు. అందుకే టీచర్ ఉద్యోగం చేసే వరుడు కోసం వెతుకుతూ చివరికి కాకినాడలో టీచరుగా పనిచేస్తున్న రమేష్ తో పెళ్లి చూపులు ఏర్పాటు చేశారు. చివరికి పిల్లలిద్దరికీ ఒకరికి ఒకరు నచ్చారు.

హాల్లో కూర్చున్న వాళ్ళంతా ఏ పిచ్చపాటి మాట్లాడుకుంటూ ఉండగా ఇంతలో వైదేహి కూల్ డ్రింకు గ్లాసులతో హాల్లోకి వచ్చింది. హాల్లో ఉన్న వాళ్ళందరికీ తలో గ్లాసు ఇచ్చి తను కూడా ఒక గ్లాస్ తీసుకొని మూలగా ఉన్న కుర్చీలో కూర్చుంది. అందరూ కూల్ డ్రింక్. తాగడం అయిపోయిన తర్వాత చూడండి అందరితో ఒక విషయం గురించి మాట్లాడా లి అంటూ మగ పెళ్ళివారి వైపు చూసి చెప్పడం ప్రారంభించింది.

సోమయాజులు కూడా ఆసక్తిగా కూతురు వైపు చూస్తున్నారు నేను మా నాన్నగారికి ఒకర్తే కూతురిని. రేపు మునలి వయసులో మా తల్లిదండ్రులను చూసుకోవడానికి వేరే ఎవరూ లేరు. కాబట్టి మా తల్లిదండ్రులు నా దగ్గరే ఉంటారు. చాలామందికి ఇది ఇష్టం ఉండదు. మీ అభిప్రాయం చెప్పడంలో ఈ విషయాన్ని కూడా అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఆలోచించుకొని చెప్పండి. కంగారు ఏమీ లేదు. ఈ విషయం చెప్పడానికి మా నాన్నగారు మొహమాట పడుతున్నారు ఆ కాలం వారు కాబట్టి అంటూ తన మనసులో ఉన్న మాట చెప్పి లోపలికి వెళ్ళిపోయింది. ఇంటికి వెళ్ళిన తర్వాత ఫోన్ చేసాం ఉంటూ అందరి దగ్గర సెలవు తీసుకుని మగ పెళ్లి వారు వెళ్ళిపోయారు.

తర్వాత వారం రోజులకి రమేష్ తండ్రి రఘురామయ్యగారు ముహూర్తాలు పెట్టించమని ఫోన్ చేశారు. కానీ సోమయాజులు గారి దంపతుల బాధ్యత గురించి ఒక మాట మాట్లాడ లేదు.

ఇష్టం ఉండో లేదో తెలియదు. అలా అని మంచి సంబంధం వదులుకోవడం ఎలా అనుకుంటూ సోమయాజులు గారు ఆలోచనలో పడి అప్పుడు చూద్దాంలే అనుకుంటూ ముందుకు సాగిపోయారు.

రమేష్ రఘురామయ్యగారి నలుగురు కొడుకులలో పెద్దవాడు.

అందరికంటే పెద్ద వాళ్ల యిన ఆడపిల్లలకి పెళ్లిళ్లు అయిపోయాయి. మిగిలిన మగ పిల్లలంతా చదువుల్లో ఉన్నారు. రమేష్ తాతగారు మామ్మగారు కూడా రఘు రామయ్య గారి దగ్గరే ఉంటారు. ఒక శుభ ముహూర్తంలో పెద్ద కోడలిగా అడుగుపెట్టింది ఆ ఇంట్లో వైదేహి. అందరిదీ ఉమ్మడి కుటుంబం. చాలా పెద్ద సంసారం. కాకినాడలో ఉన్న రెండంతస్తుల సొంత ఇంట్లో క్రింద వాటాలో రఘురామయ్యగారు కాపురం ఉంటూ పైవాట అద్దెకిచ్చారు. వాళ్లకి దగ్గరున్న పల్లెటూర్లో పొలాలు ఉన్నాయి. ఎవరో ఒకరు రైతులు వచ్చి పోతుంటారు. ఇల్లంతా ఎప్పుడు హడావిడిగా ఉంటుంది.

వైదేహికి కూడా కాకినాడ గాంధీనగర్ స్కూలుకి ట్రాన్స్ఫర్ చేయించుకుంది. ఉన్న ఊర్లోనే ఉద్యోగం అబ్బా ఎంత హాయి అనుకుంటున్న వైదేహి కి ఇంట్లో పరిస్థితి తారు మారయింది. వైదేహి అడుగుపెట్టగానే అత్తగారికి మోకాళ్లు నొప్పులు వచ్చి హాస్పిటల్ తిరగడం ప్రారంభించారు. పాపం వైదేహి ఇంత మందికి రోజు పొద్దున్న వండిపెట్టి క్యారేజ్ పట్టుకుని స్కూల్ కి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చి మళ్ళీ వంట పని ఇంటి పని. క్షణం తీరికలేదు. ఇలా బాధ్యతలతో ఐదు సంవత్సరాలు గడిచి వైదేహి ఇద్దరు పిల్లలకు తల్లి అయ్యింది.

ఉదయం లేచిన దగ్గర నుండి పిల్లల బాధ్యతలు కుటుంబ బాధ్యతలు స్కూలు బాధ్యతలు ఎక్కడ ఊపిరి సలపనంత పని. ఇంట్లో ఎంతమంది ఉన్నా వైదేహి మావగారు మాత్రమే ఆడపిల్లలా వైదేహికి సాయం చేసేవారు. ఇంటికి వచ్చేటప్పటికి ఏవో స్నాక్స్ బజార్ నుండి తీసుకొచ్చి టీ ప్లాస్కా లో రెడీగా పెట్టేవారు. మెటర్నిటీ లీవ్ అయిపోయిన తర్వాత పిల్లల్ని ఎక్కడ ఉంచాలో తెలియలేదు . వైదేహి స్కూల్ కి వెళ్లే ముందు పిల్లల కడుపు నింపి నిద్రపుచ్చేది. ఈ లోగా పాపం పిల్లల్ని నిద్ర లేస్తే రఘురామయ్య గారు సముదాయించి పిల్లలకు పాలు పట్టేవారు.

పిల్లలు క్రమేపికి రఘురామయ్యగారికి అలవాటయ్యారు.

వైదేహి అత్తగారి తల్లితండ్రుల భాధ్యత అంతా రఘురామయ్య గారు తీసుకున్నారు. ఇలా రఘురామయ్యగారు కోడలికి అన్నిచోట్ల చేదోడుగా వాదోడుగా ఉంటూ జీవితం గడుపుతూ వచ్చారు.

సోమయాజులు గారు కూడా పెళ్లయిన తర్వాత వియ్యాలవారిని వదిలేయలేదు. ప్రతిరోజు రఘురామయ్యగారితో మాట్లాడుతూ మంచి చెడ్డలలో పాలుపంచుకునేవాడు. వియ్యాల వారితోటి కయ్యాలు కాదు మంచి స్నేహ సంబంధాలు మెరుగుపరచుకోవాలని ఆయన ఆకాంక్ష. ఏనాడు కూతురి ఇంత కష్టపడుతూ ఉండని ఎవరితోను ఒక మాట మాట్లాడలేదు. అడపిల్ల అత్తవారి గురించి ఒక తప్పుడు మాట మాట్లాడలేదు.

ఈలోగా సోమయాజులు గారికి రిటైర్మెంట్ దగ్గర పడింది. వైదేహి గుండెల్లో రాయిపడింది. గంపెడు సంసారం. ఇద్దరు పిల్లల బాధ్యత. మంచాన పడిన అత్తగారు. ఇంకా మరుదులు చిన్నవాళ్లు. దానికి తోడు వైదేహి తల్లిదండ్రులు కూడా వస్తే ఇంత మంది బాధ్యత ఆలోచనలలో పడింది వైదేహి. అలా అని కన్న తల్లిదండ్రులు ఎలా వదిలేస్తాం ఇలా ఆలోచనలతో ఎప్పటికో కానీ వైదేహికి నిద్ర పట్టేది కాదు.

ఒకరోజు ఉన్నట్టుండి రఘురామయ్య గారు పైవాటా ఇంటిని ఖాళీ చేయించి రంగులు వేయించారు. నడవగా చేస్తున్న ఈ పని ఎందుకో ఎవరికీ అర్థం కాలేదు. ఒకరోజు పిల్లలందరినీ కోడల్ని భార్యని హాల్లోకి పిలిచి చూడండి ఎల్లుండి సోమయాజులు బావగారి రిటైర్మెంట్. మనమందరం బావగారి రిటైర్మెంట్ ఫంక్షన్ కి అక్కడికి వెళ్లాలి. అక్కడ రెండు రోజుల ఉండి వచ్చేటప్పుడు సొమాన్తో బాప గారిని అక్కయ్య గారిని మన ఊరు తీసుకొచ్చేస్తున్నాం. వాళ్ళు మన ఇంటి పై వాటలో ఉంటారు. భోజనం మన ఇంటి దగ్గరే చేస్తారు. ఆ పల్లెటూర్లో అన్ని అమ్మేసుకుని ఇక్కడికి వచ్చేస్తున్నారు. వాళ్ళు ఇక్కడికి వచ్చిన తర్వాత వాళ్ళని బాగా చూసుకునే బాధ్యత మనదే. పైగా ఇక్కడ మేము అందరం మునలి వాళ్ల పిల్లలు మాకు అందరికీ చేదోడు వాదోడుగా ఉండాలి. ఎలోటూ రాకుండా చూసుకోవాలి.

ఈ నాలుగు రోజులు మా అమ్మని నాన్నగారిని చూసుకోవడానికి మా దూరపు బంధువు ఒకామె రాజమండ్రి నుంచి మన ఇంటికి వస్తుంది. ఆమె భర్త పోయిన తర్వాత వంటలు చేసుకుని బతుకుతోంది. మరొక ముఖ్య విషయం ఏంటంటే ఇంతమందికి వైదేహి వండి వడ్డించడం చాలా కష్టం. అందుకు ఆమెని మన ఇంట్లోనే పెర్మనెంట్ గా వంట చేసి పెట్టడానికి కుదిర్చాను. ఆమె మేడ మీద మనం మూడో బెడ్ రూమ్ లో ఉంటుంది. ఎవరికీ ఏ ఇబ్బంది ఉండదు. లేదంటే కోడలు వైదేహికి చాల కష్టం. అంటూ చెప్పుకుంటూ పోతున్నాడు రఘు రామయ్య గారు. రమేష్తో సహా పిల్లలందరూ చప్పట్లు కొట్టారు. వైదేహికి ఒక క్షణం ఏమీ అర్థం కాలేదు. కళ్ళు నీళ్లతో నిండిపోయాయి. రెండు చేతులు ఎత్తి ఏమీ మాట్లాడకుండా మావగారికి నమస్కారం చేసింది.

అనుకున్న ప్రకారం రఘురామయ్యగారి కుటుంబం సోమయాజులు గారి రిటైర్మెంట్ ఫంక్షన్కి వెళ్లి ఫంక్షన్ అయిన మూడో రోజు సోమయాజులు గారిని సొమాన్లు తీసుకుని కాకినాడ తీసుకొచ్చి పై వాటలో సొమాన్లన్నీ సర్దేసి స్థిమిత పరిచారు.

సోమయాజులు గారు క్రమేపీ నగర వాతావరణానికి అలవాటు పడ్డారు. రోజు ఉదయం వాకింగ్ చేయడానికి బయటకు వెళ్లి వచ్చేటప్పుడు కూరగాయలు పాల ప్యాకెట్లు తీసుకొచ్చి వంట మనిషికి ఇచ్చి పైవాటకు వెళ్లి స్నానం చేసి పూజ చేసుకుని కిందకి వచ్చి టిఫిన్ తినేసి పేపర్ చదువుతూ రఘురామయ్య గారితో చదరంగం ఆడుతూ రఘురామయ్యగారి తల్లిదండ్రులతో భార్యతో మాట్లాడుతూ కాలక్షేపం చేసుకునే వాడు. మళ్లీ భోజనం చేసి కాసేపు పడుకుని టీ తాగి మళ్లీ లైబ్రరికి లేదా పార్కుకి వెళ్లి కాలక్షేపం. రాత్రిపూట కుటుంబ సభ్యులందరు కలిసి టిఫిన్ చేయడం కబుర్లు చెప్పుకోవడం ఒక అలవాటుగా మారిపోయింది. ఇలా రఘురామయ్యగారికి చేదోడువాదోడుగా ఉంటూ కుటుంబ సభ్యులకు అలాగే నాలికలా మెలుగుతూ రిటైర్మెంట్ జీవితం హాయిగా గడిపేస్తున్నారు ఆ దంపతులు. సోమయాజులు గారి భార్య వంట మనిషికి వంటలు పురమాయించడం పనివాళ్లతో ఇల్లు శుభ్రం చేయించడం వైదేహి పిల్లల బాధ్యతతో అమెకి కాలక్షేపం అయిపోతోంది.

ఏదైన పల్లెటూర్లో పుట్టి పెరిగిన వాళ్ళు చాలా అప్యాయంగా ఉంటారు. సహాయం చేయడానికి వెనుకాడరు. అందరితోటి ఇట్టే కలిసిపోతారు. ప్రేమాభిమానాలు ఎక్కువ. అందుకనే సోమయాజులు గారి దంపతులు ఆ కుటుంబ సభ్యులతో బాగా కలిసిపోయారు. అందరికి బాగా అలవాటైపోయారు. పైగా రఘురామయ్య గారు కూడా పల్లెటూరు నుంచి వచ్చినవారే.

అందుకే లింక్ బాగా కుదిరి ఇద్దరూ సింక్ అయిపోయారు.

అయితే సోమయాజులు గారికి ఒక విషయంలో మొహమాటంగా ఉంది. ఇంటికి అద్దె తీసుకోవడం లేదు.

పైగా భోజనాలు కాఫీలు టిఫిన్లు అన్ని అక్కడే. బోలెడంత ఖర్చు.

ఇదే విషయం రఘురామయ్య గారి తోటి ప్రస్తావిస్తే ఆయన నవ్వ బావగారు మీరు చాలా తెలివైన వాళ్ళు మీరు రోజు కూరగాయలు పాల ప్యాకెట్లు నెలకొకసారి కిరాణా సామాన్లు తెచ్చి పడేస్తున్నారు. మీకు ఏనాడు డబ్బులు ఇవ్వలేదు మీకు మీరు కూడా మా కుటుంబ సభ్యులే అంటూ మాట మార్చేశారు.

ఇలా పది సంవత్సరాలు గడిచేయి. వైదేహి మరుదులు అందరికీ ఉద్యోగాలు వచ్చి పెళ్లిళ్లు అయిపోయాయి. వైదేహి పిల్లలకి ఒడుగులు కూడా అయిపోయాయి. ఈ కార్యక్రమాలన్నిటిని సోమయాజులు గారు భార్య దగ్గరుండి పూర్తి చేశారు.

ఒకరోజు ఉన్నట్టుండి సోమయాజులు గారు మరియు భార్య రెండు నెలలు తేడాతో హార్ట్ ఎటాక్ వచ్చి కన్నుమూశారు. వైదేహి మరుదులు భార్యలతో సహా వెంటనే వచ్చి పాడె మోసి వైదేహి పెద్ద కొడుకు చేత కర్మకాండలు శాస్త్ర ప్రకారం దశ దానాలు భారీ ఎత్తున చేసి ఒక పెళ్ళిలా జరిపించారు. మగ పిల్లలు లేకపోయినా తమను నమ్ముకుని తమ ఇంటికి వచ్చిన వియ్యంకుడి ఆఖరి యాత్ర దగ్గరుండి పాపం రఘు రామయ్య గారు పిల్లలుకు అన్నీ చెప్పి చేయించారు. భారీ ఎత్తున సంతర్పణం చేశారు.

తల్లితండ్రి పోయి పుట్టెడు దుఃఖంతో బాధపడుతూ తమ అత్త వారు తన కన్న తల్లిదండ్రులకు చేస్తున్న ఈ కార్యక్రమం చూసి చాలా సంతోష పడింది. చుట్టుపక్కల వాళ్ళు బంధువులు రఘురామయ్య సోమయాజులు దంపతులు పట్ల చూపించిన కరుణ ప్రేమ ఆప్యాయత అభిమానం చూసి చాలా ఆనందపడ్డారు.

నిజమే ఇటువంటి కుటుంబాలు చాలా అరుదుగా ఉంటాయి. ఇది కథ కాదు. వాస్తవానికి దగ్గరగా ఉన్న జరిగిన కథ. కొన్ని మాత్రమే కల్పితం. దేని నేను చూసిన కుటుంబం. రక్తసంబంధీకులే బాధ్యతలు తీసుకోవడానికి దూరంగా జరిగి వెళ్లిపోతున్నారు. అలాంటిది వియ్యాలవారు ఇలా చేస్తారా అనే సందేహం అందరికీ కలుగుతుంది. చాలా అరుదుగా ఉంటారు ఇటువంటి వాళ్ళు. వీళ్ళని ఆదర్శమూర్తులు అనవచ్చు. ఆచరించి చూపించారు.

అయితే ఇక్కడ సోమయాజుల పాత్రధారి కూడా ఎక్కడ వివాదాలకి తావు ఇవ్వలేదు. అందరితో కలిసి మెలిసి కాలం గడుపుకుంటూ వచ్చాడు. ఇది చదువు నేర్పిన సంస్కారమా లేదా పెద్దలు నేర్పిన సంస్కారమా.నేను పెద్దల నేర్పిన సంస్కారమే అంటాను. పదిమందితో కలిసిమెలిసి తిరుగుతూ బాధ్యతలు పంచుకుంటూ నవ్వుతూ బతికేస్తే సంఘంలోనూ మంచి పేరు వస్తుంది . కుటుంబంలో ను మంచి పేరు వస్తుంది.

జీవితం సుఖంగా జరిగిపోతుంది.

రవన మధునాపంతుల చిట్టి వెంకట సుబ్బారావు
కాకినాడ 9491792279

క్రికెట్ బెట్టింగ్ నిర్వహించి క్రీడాకారులను అభినందించిన ఎంవిని

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మినీ ప్రీమియర్ లీగ్ మద్దిలపాలెం వారి ఆధ్వర్యంలో గత సంవత్సరకాలం నుండి క్రికెట్ లీగ్ పోటీలు ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో జరిగాయి. ఈనెల 13న ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో ప్లే ఆఫ్ జరగనున్న నేపథ్యంలో క్రీడాకారులకు ఎంవిని సత్యనారాయణ విశాఖ లాసన్స్ బే కాలనీ పార్లమెంట్ సభ్యులు కార్యాలయంలో క్రీడాకారులకు అభినందనలు తెలియజేసి క్రికెట్ బెర్త్ అవిష్కరించి క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమములో 23వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్య రెడ్డి, ఎం పి ఎల్ అధినేత డి.రాజేష్, జి.కాట్రాజు రెడ్డి, కుమార్ రెడ్డి మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఉపాధి హామీ పనులు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలలో కవసంట గ్రామంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగ సాగుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో ప్రజలు కూలీ పని నిమిత్తం వలసలు వెళ్లకుండా సొంత గ్రామంలోని ఉండి గ్రామ అభివృద్ధి ఉపయోగపడే పనులు, అలాగే రైతుల వ్యక్తిగత పనులను చేపట్టి తద్వారా కూలీలందరికీ వారి సొంత గ్రామాల్లోనే ఉగాది కూలి కల్పించే విధంగా పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. అయితే కూలీలందరూ బాధ్యతగా పనిచేసి 272 రూపాయలకు రోజు కూలీ వచ్చే విధంగా పనిచేయాలని కోరారు. అలాగే గ్రామంలో పారం పాండ్స్, మట్టి రోడ్లు, చెరువులు, అవెన్యూ ప్లాంటేషన్, హార్టికల్చర్ ప్లాంటేషన్, బౌండరీ ట్రెంచేస్ మొదలగు పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబానికి 100 రోజులు పని ప్రభుత్వం మన గ్రామంలోనే పని కల్పిస్తుందన్నారు. పని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పించడం జరుగుతుంది, అలాగే ఇప్పటివరకు పని కార్డు పొందని వారు ఎవరైనా ఉంటే వారికి కూడా పని కార్డు ఇప్పించడం జరుగుతున్నారు. కాబట్టి ఉపాధి కూలీలందరూ ఈ పనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూలీలు పలువురు పాల్గొన్నారు.

పంచాయతీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

రావికమతం, (విశాఖ సమాచారమ్): గ్రామ పంచాయతీ నిధులతో సి.సి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తట్టబంద సర్పంచ్ గోకివాడ రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తట్టబంద ఇందిరమ్మ కాలనీలో ఆరు లక్షల రూపాయలు గ్రామపంచాయతీ నిధులతో 100 మీటర్లు సీసీ. రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఆ ప్రాంత ప్రజలకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

28వ వార్డులో జిబీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ ఎం.వి.వి. సత్యనారాయణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ స్థానిక జీవీఎంసీ 28వ వార్డు రాంనగర్ వద్ద జీవీఎంసీ నిధులతో లక్షల 19. 90 వేల రూపాయల వ్యయంతో మంగళవారం గౌరవనీయులు పార్లమెంట్ సభ్యులు, తూర్పు వైసిపి సమన్వయకర్త ఎం.వి.వి. సత్యనారాయణ, వార్డ్ కార్పొరేటర్ పల్లా దుర్గా, అప్పలకొండతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎం.వి.వి. మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఇప్పటికే కోట్ల రూపాయలు నిధులతో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పనులు ముఖ్యంగా రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీలు సామాజిక భవనాల అభివృద్ధి వంటి కార్యక్రమాలు కోట్ల రూపాయల నిధులతో చేశామన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిఇ సత్యనారాయణ, పల్లా అప్పలకొండ, తూర్పు ఎన్నికల నియోజకవర్గ పరిశీలకులకులు మొల్లి అప్పారావు, జీఎంసీ సిబ్బంది, స్థానికులు, మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అక్రమాలు ప్రశ్నిస్తే మంత్రి అమర్నాథ్‌కి ఉచిత సభ్యత్వం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని మహారాణి పేటలో గల ఐబిపి పెంచరీ క్లబ్ నిబంధనలకు విరుద్ధంగ నిర్వహిస్తున్నారు అని క్లబ్ మాజీ సభ్యుడు కే. శివాజీ ఆరోపించారు. ఆయన మంగళవారం ద్వారకా నగర్ రిజ్ కాంపర్డ్ హోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ క్లబ్ 1934లో బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో స్థాపించారు. అలాగే, క్లబ్ 1936లో రిజిస్ట్రేషన్ చేశారు అని గుర్తు చేశారు. క్లబ్‌లో నిబంధనలకు విరుద్ధంగా డిపెన్స్ మద్యం విక్రయిస్తున్నారు అని తెలిపారు. క్లబ్ సభ్యుడు ఒకరు కొద్ది నెలల క్రితం సీతమ్మధారలో అక్రమంగా డిపెన్స్ మద్యం నిల్వ చేసి పోలీసులకు పట్టు బడ్డారు అని తెలిపారు. క్లబ్‌లో 1200 వరకు సభ్యులు ఉన్నారు అని తెలిపారు. గతంలో ఇక్కడ పేకాట, టెన్నిస్ పార్కుల్లో పార్కింగ్ వద్దు అన్నందుకు తనను అక్రమంగా 2019లో సస్పెండ్ చేశారు. తనతో తిరుగుతున్నారు అన్న నెపంతో తన స్నేహితుడు పి.వెంకట రమణను కూడా అన్యాయంగా సస్పెండ్ చేశారు అని విచారం వ్యక్తం చేశారు. సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడమే అని స్పష్టం చేశారు. క్లబ్ సభ్యులకు కార్మిక శాఖ నిబంధనల ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదు అని చెప్పారు. ఇంక్రిమెంట్లు, కనీస వేతనం ఇవ్వడం లేదు. ఇజ్జత్ సార్ బాల సూర్య ప్రసాద్ రావు 1934 లో సుమారుగా రెండు ఎకరాల భూమిలో క్లబ్‌కి భవనం కట్టి విరాళంగా ఇచ్చారు. స్పోర్ట్స్, లిటరేచర్, సోషల్ గేదరింగ్ వంటి సదాశయంతో క్లబ్ ఏర్పాటు చేశారు అన్నారు. ఇందు కోసమే క్లబ్ రిజిస్ట్రేషన్ అయ్యింది. సోషల్ గేదరింగ్ స్థానంలో బార్ నడుపుతున్నారు. లిటరేచర్ స్థానంలో పేకాట ఆడుతున్నారు. స్పోర్ట్స్ స్థానంలో కార్ పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఇక్కడి లైబ్రరీలో పాత పుస్తకాలు మాత్రమే వుంటాయి. బార్, పేకాట కారణంగా సభ్యులు కుటుంబ సమేతంగా వెళ్లలేని దుస్థితి నెలకొంది. క్లబ్ సభ్యత్వం రూ.5 లక్షలు వుండగా, కార్యవర్గం వారికి తెలిసిన వారికి సభ్యత్వం కోసం సభ్యత్వ రుసుము రూ.4 లక్షలకు తగ్గించేశారు అని పేర్కొన్నారు. స్పందనలో పలు సార్లు ఫిర్యాదు చేశాను అని గుర్తు చేశారు. క్లబ్ నిర్వహణలో 2019 నుంచి 2022 వరకు సుమారుగా రూ.70 లక్షలు నుంచి 80 లక్షలు వరకు నిధులు దుర్వినియోగం చేశారు. ఇది కప్పి పుచ్చుకునేందుకు ఎన్నికలు జరపలేదు.

దీంతో విశాఖ జిల్లా కోర్టులో కేసు వేసాను. ఈ కేసు 2023 లో రాజి అయ్యాను. కోర్టు ఉత్తర్వుల మేరకు క్లబ్ లో తన సభ్యత్వం పునరుద్ధరించారు. అలాగే, పేకాట ఆడము, పార్కింగ్ చేయము అని కార్యవర్గం చెప్పడంతోనే కేసు రాజి అయ్యాము అని గుర్తు చేశారు. క్లబ్ పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. 2019 నుంచి క్లబ్ లో గదులు గంటలు పంతున కూడా ఇచ్చిన ఘన చరిత్ర ఈ క్లబ్ సొంతం అన్నారు. క్లబ్ రిజిస్ట్రేషన్ గత 20 ఏళ్లగా రెన్యూవల్ చేయక పోవడం గమనార్హం అన్నారు. ఒకసారి ఐదేళ్లకు ఒకేసారి రిజిస్ట్రార్ను మేనేజ్ చేసి రెన్యూవల్ చేశారు అని పేర్కొన్నారు. క్లబ్ కి 2019 నుంచి మూడేళ్లు ఎన్నికలు జరప లేదు. కానీ, 2022, 2023 లో ఎన్నికలు జరిగాయి అన్నారు. ఈ క్లబ్ ప్రస్తుతం పేకాట, క్రికెట్ బెట్టింగ్‌లకు నిలయంగా మారింది అని ఆరోపించారు. క్లబ్ అక్రమాలు ప్రశ్నించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కి, స్థానిక కార్పొరేటర్ తదితరులకు ఉచిత సభ్యత్వం లభించింది అని అన్నారు.

మరో సభ్యుడు పి.వెంకట రమణ మాట్లాడుతూ, ప్రస్తుత కార్యవర్గం పలు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. క్లబ్ అక్రమాల మీద ఎవరైనా ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తున్నారు అన్నారు. పది రోజుల్లో క్లబ్ తీరు మారకుంటే మరో సారి మీడియా సమావేశం ఏర్పాటు చేస్తాము అన్నారు.

రథసప్తమి సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని రాజుపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఈనెల 16న (శుక్రవారం) రథసప్తమి సందర్భంగా ఏర్పాటు అన్ని పూర్తి చేసామని ఆలయ చైర్మన్ కొణతాల బాబురావు తెలిపారు. శతకంపట్టు కనకదుర్గ అమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ సహకారంతో ప్రముఖ బిల్డర్ కాంట్రేగుల నాయుడు ఆర్థిక సహకారంతో మూడు లక్షల రూపాయలతో శ్రీ సూర్య భగవాన్ క్యూ కాంప్లెక్స్‌లు బారన్‌తో ఏర్పాటు చేశామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు మధ్యాహ్నం అన్నదానం, పలు సంస్కృతి కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు అయన చెప్పారు. ఈనెల 14 బుధవారం ఉదయం ఆలయ అర్చకులు దొడ్డిపట్ల కళ్యాణ్ ఆధ్వర్యంలో శ్రీ ఉష పద్మిని ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి కళ్యాణం జరుగుతుందని, సాయంత్రం స్వామి వారికి భక్తులు సహకారంతో సారి ఊరేగింపు జరుగుతుందని తెలిపారు.

ట్రాక్టరు ప్రమాదంలో మంచానపడ్డ బాధితునికి రత్నాకర్ ఆర్థికసాయం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఐదేళ్ల కిందట జరిగిన ఓ ప్రమాదంలో మంచానపడ్డ బాధితునికి విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ ఆర్థికసాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇటీవల కశింకోట మండలం తీడ గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమానికి విచ్చేసిన దాడి రత్నాకర్‌కి గ్రామస్థులు బాధితుని వివరాలు అందజేశారు. తీడ గ్రామంలో ట్రాక్టరు డ్రైవరుగా పని చేస్తూ చిన్న అద్దె ఇంటిలో నివసిస్తూ భార్య, ఇద్దరు పిల్లలను పోషించుకుంటూ కుటుంబంతో ఆనందంగా జీవిస్తున్న లగుడు వరహాలుబాబుని విధి వక్రించింది. ట్రాక్టరు నడుపుతుండగా అకస్మాత్తుగా కళ్లు తిరిగి కింద పడటంతో అదే ట్రాక్టరు కాలుపై నుంచి వెళ్లడంతో కాలు విరిగి పోయింది. ఆపరేషన్ జరిగినా కాలు నయం కాలేదు. దీంతో కుటుంబాన్ని పోషించే యజమాని మంచాన పడటం తో వారి ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారింది. దీంతో భార్య రాజు కూలి పనికి పోతూ కుటుంబాన్ని నెట్టు కొస్తోంది. ఈ విషయమై గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ చిరికి సన్యాసినాయుడు, గ్రామ తెదేపా అధ్య క్షులు మేడిశెట్టి సన్యాసి నాయుడు, టిడిపి ఇన్‌ఛార్జి చిరికి చైతన్య, కోట్ల బాలాజి, తెదేపా సీనియర్ నాయకులు కచ్చర్ల రాంబాబు, చూచుకొండ దుర్గాప్రసాద్, దుంగల శ్రీనివాసరావు, బండారు అప్పలనాయుడు, కన్నూరు గంగాధర్ దాడి రత్నాకర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆయన వెంటనే స్పందించి బాధితుడు లగుడు వరహాలు బాబు ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. తమ ఫౌండేషన్ ద్వారా నెలనెలా రూ. 3 వేల రూపాయల చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. తన పరిస్థితిని గుర్తించి తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న రత్నాకర్‌కి బాధితుడు వరహాలు బాబు ధన్యవాదాలు తెలియజేశారు.

తుమ్మపాల మరిడిమాంబ ఆలయానికి 50వేలు విరాళం అందజేసిన భరత్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి రింగ్ రోడ్‌లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన బూత్ కమిటీల సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరమా సమేత సత్యనారాయణ స్వామి ఆలయ కర ప్రశ్నాని భరత్ ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, నూకాంబి కాలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, 80 వ వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కర్, నుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ చైర్మన్ కేఎం నాయుడు, వైసిపి నాయకులు వేగి త్రినాథ, తదితరులు పాల్గొన్నారు. 81 వ వార్డు కార్పొరేటర్, పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు అధ్యక్షతన జరిగిన బూత్ కమిటీల సమావేశంలో పాల్గొని చర్చించారు.

అనకాపల్లి, మండలంలోని తుమ్మపాల గ్రామంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో భరత్ పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుమ్మపాల, గవరపేట వీధిలో వెలిసిన మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకొని ఆలయ కమిటీ సభ్యులకు 50,000-రూపాయలు విరాళాలని అందించారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీ 60లకు చింతపండు, కేజీ 200లకు పసుపు జిసిసి కొనుగోలు చేయాలి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అదివాసులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులు చింతపండు, చిపుళ్లతో 24 రకాలు అదివాసి రైతులు పండిస్తున్న పసుపు పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని అదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది. అదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ పరిధిలో అదివాసులు సేకరిస్తున్న చింతపండుకు కిలో 60 రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని, ప్రతి సంతలో చింతపండు కొనుగోలు కేంద్రాలు జిసిసి ఏర్పాటు చేయాలని అదివాసి రైతులు పండిస్తున్న పసుపు పంటకు కిలో 200 రూపాయలు కొనుగోలు చేయాలని, వారపు సంతల్లో దళారుల మోసాలను అరికట్టాలని జిసిసి ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అదివాసులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులు చింతపండు, చీపుళ్ళు, ఉసిరికాయ, ఇతర అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని అదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంతల్లో జరిగే కార్యక్రమంలో అదివాసి రైతులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పి.సత్య నారాయణ పాల్గొన్నారు.

నిరుద్యోగుల కోసం ఆన్లైన్ జాబ్ మేళా

విజయనగరం: నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించు నిమిత్తం 9 ప్రైవేటు కంపెనీలలో 1750 పోస్టులకు గాను ఎస్. పి బంగ్లా పక్కన గల శ్రీ చైతన్య కళాశాల నందు ఈ నెల 16 న ఉదయం 10 గంటలకు ఆన్లైన్ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారు డి. అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు మొదట www.ncs.gov.in website నందు జాబ్ సీకర్ లాగిన్‌లో నమోదు చేసుకొని తమ బయో డేటా, రెండు పాస్ ఫోటోలతో శ్రీ చైతన్య డిగ్రీ కాలేజి నందు ఈ నెల 16న నిర్వహించే జాబ్ మేళాకు హాజరు కావాలని ఆ ప్రకటనలో తెలిపారు.

వైకాపా ఎమ్మెల్యేలు జేబులు నింపుకోవడానికే వైఎస్సార్ జలకళ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గత టీడీపి ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి 9 గంటలు ఉచిత కరెంట్ ఇస్తే, ఇప్పుడు వైకాపా ప్రభుత్వం 5గంటలు మాత్రమే ఇస్తుందని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. స్థానిక గవరపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారని అన్నారు. వైఎస్ఆర్ జలకళ పేరుతో ఎన్ని బోర్లు వేయించారో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదుల చేయాలి అని డిమాండ్ చేశారు. వైకాపా ఎమ్మెల్యేలు జేబులు నింపుకోవడానికే వైఎస్సార్ జలకళ అని ఎద్దేవా చేశారు. అనకాపల్లి జిల్లాల్లో చెరుకు సాగు ఎక్కువ అని, తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ మూతపడడం వల్ల రైతులందరూ బెల్లం వైపు వెళ్తున్నారని ఇప్పుడు కరెంట్ కోతలు వలన బెల్లం రైతులు అయోమయంలో పడ్డారని అన్నారు. జలకళ పథకం వైకాపా ఎమ్మెల్యేలు, మంత్రుల పాలాలలోనే ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ల సురేంద్ర, సబ్బవరపు గణేష్, కర్రి దుర్గి నాయుడు, గొంతిన చిరంజీవి, ఇెర్రిపాతుల నూకరాజు, భాను చంద్ర, ఆళ్ళ జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఎల్ క్రికెట్ టోర్నీలో పాల్గొని క్రీడాకారులను అభినందించిన ఎంవివి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మినీ ప్రీమియర్ లీగ్ మద్దిలపాలెం వారి ఆధ్వర్యంలో గత సంవత్సరకాలం నుండి క్రికెట్ లీగ్ పోటీలు ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో మంగళవారం తుది దశకు చేరుకున్నాయి. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ మైదానంలో స్టే ఆఫ్ జరిగిన నేపథ్యంలో క్రీడాకారులకు ఎంవివి సత్యనారాయణ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, మువ్వల సురేష్, 23వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్య రెడ్డి, ఎం పి ఎల్ అధినేత డి రాజేష్, జి కాట్రాజు రెడ్డి, కుమార్ రెడ్డి మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

వై వి సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం విచ్చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల వైస్రాయ్ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ అభ్యర్థి వై.వి. సుబ్బారెడ్డిని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభ అభ్యర్థిగా సుబ్బారెడ్డి ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే వాసుపల్లి ఆనందం వ్యక్తం చేస్తూ పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జిగా ఇక్కడి నాయకులకు అండగా ఉంటూ, ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. అటువంటి డైనమిక్ లీడర్ వైవి సుబ్బారెడ్డికి రాజ్యసభ సభ్యులుగా అవకాశం వచ్చిన తర్వాత మొట్టమొదటగా విశాఖపట్నం వచ్చిన నేపథ్యంలో ఆయనకు ఘన స్వాగతం పలకడం జరిగిందని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజేశారు.

రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ గవర్నర్‌గా రమణాజీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రోటరీ డిస్ట్రిక్ట్ 2024, 25 రోటరీ సంవత్సరంకు జిల్లా లీడర్స్ అందరికి బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల శిక్షణ తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ 2024, 25 సంవత్సరాలకు డాక్టర్ ఎం. వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జిల్లాలో గల పూర్వపు గవర్నర్‌లందరూ పాల్గొన్నారు. శిక్షణ తరగతులలో పాల్గొన్న వారికి డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు చేతుల సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో విశాఖ జిల్లాకు సంబంధించి పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ గా అనకాపల్లి రోటరీ క్లబ్ నుండి బుద్ధ రమణాజిని ఎన్నుకొన్న సందర్భంగా గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వర రావు చేతుల మీదగా ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవడం జరిగింది కార్యక్రమంలో జిల్లా పూర్వపు గవర్నర్లు రామారావు, విశ్వనాథం, పూస కిషోర్ కుమార్, భాస్కర రామ్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ రహదారి 16పై ముమ్మరంగా వాహనాల తనిఖీ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): రానున్న సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యలమంచిలి పట్టణ జాతీయ రహదారి 16పై స్థానిక పోలీసులు మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. రానున్న ఎన్నికల్లో భాగంగా ఎప్పటికప్పుడు వాహనాల తనిఖీ చేపట్టనున్నట్లు పోలీసులు తెలియజేశారు.

సమ్మె గోడపత్రిక ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈనెల 16వ తారీఖు జరగబోవు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో ముఠా కళాసీల సమ్మెకు సంబంధించిన గోడపత్రికను స్ప్రింగ్ రోడ్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా జగదాంబ జోన్ సిటు జనరల్ సెక్రెటరీ చంద్రమౌళి మాట్లాడుతూ నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16వ తారీఖున దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని, ముఖ్యంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆదుపు చేయాలని, కార్మిక చట్టాలను కోడ్లుగా మార్చేసి, కార్మిక బ్రతుకులను అతలాకుతలంగా మారుస్తున్న ఈ రైతులకు ఇచ్చిన నల్ల చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, రైతులకు మద్దతు ధర ఇవ్వాలని, స్టీల్ ప్లాంటు, రైల్వేస్, విమానయానం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 16న సమ్మెలోకి వెళ్తున్నామని తెలియజేశారు. సిటు నాయకులు కే.సంతోష్ కుమార్ మాట్లాడుతూ సమగ్ర చట్టం చేయాలని, ముఠా కళాశాలకు నేరళ తరహాలో బోర్డు ఏర్పాటు చేసి ఏఎఫ్, ఈఎస్ఐ సదుపాయాల కల్పించాలని ఆశ, అంగనవాడి మిడ్ డే మీల్స్ కార్మికులను ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగాలుగా పరిగణించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఠా కళాసీల నాయకులు నాయుడు, క్రిను, కృష్ణ, పైడిరాజు పంటి నాయకులు పాల్గొన్నారు. ముఠా కళాసీల నాయకులు మాట్లాడుతూ ప్రతి జట్టుకు ఇద్దరూ కళాసీలు 16వ తారీఖు ర్యాలీలో పాల్గొని ప్రభుత్వంపై నిరసన తెలియజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద మొత్తంలో ముఠా కళాశాలు పాల్గొన్నారు.

మృతి చెందిన పూర్ణ భార్గవి కుటుంబాన్ని ఆదుకోవాలి

పాడేరు, (విశాఖ సమాచారమ్): పాడేరు గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కుంచ పూర్ణ భార్గవి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. పూర్ణ భార్గవ కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ 'పాడేరు గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కుంచ పూర్ణ భార్గవి, తన స్వగ్రామమైన పెదబయలు మండలం గంప రాయి గ్రామం నుండి ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో, నిన్న పాడేరు జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవల నిమిత్తం పాడేరులో తీసుకురావడం జరిగింది. వైద్యం పొందుతూ మంగళవారం తెల్లవారుజాము ఉదయం 3 గంటలకు మృతి చెందింది. ఆదివాసి ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు వర్షాలా విద్యార్థుల మృత్యు వాత పడుతున్నా, ఈ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు మానవ సహాచరం చాలా దుర్మార్గమని ఆదివాసి ప్రాంతంలో, వరుసగా విద్యార్థులు చనిపోతున్న ఎందుకోసం చనిపోతున్నారు కనీసం విచారణ జరిపించలేని స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఉండడం అంతకన్నా సిగ్గుమాలిన చర్య ఇంకేమీ లేదని, కనీసం ఆశ్రమాల్లో మెడికల్ క్యాంపు నిర్వహించడంలో కూడా విఫలమవుతుందని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు చేయకపోవడం. అదేవిధంగా విద్యార్థులు మంచినీరు త్రాగేందుకు మరిగించిన గోరువెచ్చటి నీరు హందే పరిస్థితి లేకనే, విద్యార్థులు రకరకాల వ్యాధుల బారిన పడుతూ విద్యార్థులు మృత్యువాత పడుతున్న పరిస్థితి. అదేవిధంగా అనేక మార్లు ఆశ్రమల్లో హెల్త్ అసిస్టెంట్లు నియమించాలని, అనేక ఉద్యమాలు చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వం మానవయించడం చాలా దుర్మార్గమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారం స్పందించి. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లు తక్షణమే నియమించి విద్యార్థుల మరణాలు అరికట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున అందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు'. లక్ష్మణరావు, ఆమోస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించడమే ప్రధాన లక్ష్యం

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఎన్నికల సమీపిస్తున్న వేళ ఆదివాసులకు, రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు చెప్పి కొత్త కొత్త ఎత్తుగడలతో వస్తున్న బిజెపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలను ఓడించడమే ప్రధాన లక్ష్యంగా తీసుకొని ప్రజల దగ్గర ముందుకు వెళ్లాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ 'గతంలో అరకు పార్లమెంటులో ఎంపీగా గెలుపొందిన కొత్తపల్లి గీత ఇప్పుడు బిజెపిలో జతకట్టి మళ్లీ ఎంపీ లేదా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి సిద్ధపడుతూ. ఆదివాసులను మోసం చేసేందుకు మళ్లీ ఎన్నికల బరిలో వస్తున్నారని, గతంలో కొత్తపల్లి గీత నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో ఒక ఆదివాసి మహిళగా చలామణి అవుతుండని, నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలని ఆదివాసి ప్రాంతంలో అనేక ఉద్యమాలు చేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే, వాటిని కొంతమంది బిజెపి నాయకులు కూడా వ్యతిరేకించిన పరిస్థితి ఉంది. మళ్లీ అలాంటప్పుడు కొత్తపల్లి గీతకు ఎమ్మెల్యే టికెట్ లేదా ఎంపీ టికెట్ ఇవ్వడంపై బిజెపి వైఖరి ఆదివాసులకు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ఎంపీగా గెలుపొంది ఢిల్లీకి పరిమితమై వారి లావాదేవీలు, బిజినెస్‌కు అంకితమైన వారు ఆదివాసులకు ఏమి ఉద్ధరిస్తారని వారు ప్రశ్నించారు. అదేవిధంగా రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు మాయ మాటలు చెప్పి ఎన్నికల సమీపిస్తున్న వేళ ఎమ్మెల్యే అభ్యర్థులు ఆదివాసులకు మోసం చేస్తున్నారని రానున్న ఎన్నికలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించడమే ప్రధాన లక్ష్యంగా తీసుకొని మనమంతా పనిచేయాలని' పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూడ రాధాకృష్ణ, జల్లి రాజబాబు, చంటిబాబు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను పరిశీలించిన డా॥ పి. జగదీశ్వర రావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మంగళవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిదిలో గల గంభీరం, రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిదిలో గల మూలకుద్దు, భీమిలి పరిధిలో గల పొట్నూరులలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను సందర్శించి, జగనన్న ఆరోగ్య సురక్ష పోల్డర్, కేస్ షీట్‌లను పరిశీలించి అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ డాక్టర్ సేవలు మరియు డెంటల్ తో సహ ప్రజలందరూ వినియోగించు కోవాలని తెలియచేసారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ గైనకాలజి, జనరల్ మెడిసిన్ మరియు ఆర్థోపెడిక్, డెంటల్ కు సంబంధించి చూస్తారని తెలియ చేసారు. ఈ శిబిరాల్లో ముఖ్యంగా ఉచిత నేత్ర వైద్యం, కంటి శుక్లాలను గుర్తించి ఉచితంగా ఆపరేషన్ చేసి కళ్ళద్దాలు ఇస్తారు. కనుక ఈ ప్రాంత ప్రజలందరూ కూడా ఈ జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మరియు రక్త పరీక్షలు మరియు వివిధ రకాలైన పరీక్షలు కూడా చేస్తారని, అనేకరకాల మందులు కూడా ఉచితంగా అంద చేస్తారని తెలియచేసారు, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భ నలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, స్థానిక వార్డు సభ్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు నాగభూషణం, ఎంపీహెచ్ఈఓ పాల్గొన్నారు.

రథసప్తమి పోస్టర్ ఆవిష్కరించిన భరత్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక సుంకరమెట్ట శ్రీ సూర్యనారాయణ మరియు సత్యనారాయణ స్వామి దేవాలయం చైర్మన్ కే.ఎం.నాయుడు, ఆధ్వర్యంలో జరగనున్న రథ సప్తమి మహోత్సవ సంబరాల పోస్టర్‌ను అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ చేతుల మీదుగా ఉత్సవ ప్రచార పోస్టర్ని తన స్వగృహం నందు ఆవిష్కరించారు. ఆలయ చైర్మన్‌తో పాటు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మి నరసింహారావు దేవుని గుమ్మం వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ సకలా గోవింద రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి దాడి నారాయణరావు సూర్యనారాయణ దేవాలయ ధర్మకర్తలు విజ్జపు వాసు, పెంటకోట అప్పలనాయుడు, మారిశెట్టి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

రాబోవు మాఘమాసంలో జరిగే అన్ని కార్యక్రమాల గురించి కే. ఎం.నాయుడు వివరించి, తప్పకుండా విచ్చేసి కార్యక్రమాలు ఆయన చేతుల మీదగా జరిపించ వలసినదిగా కోరారు.

జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 36 ఫిర్యాదులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో 36 మంది ఫిర్యాదులు చేశారు. ప్రజా సమస్యలను చట్ట పరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

"స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు ఆయన సూచించారు. 36 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, ఎస్సై కె.సావిత్రి పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే డైరీ ఆవిష్కరణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ 2024 సంవత్సరం డైరీని జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి చేతుల మీదుగా సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ముందుగా కలెక్టర్‌ను యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యకలాపాలు జర్నలిస్టుల సమస్యల పైన ఇండ్ల స్థలాల కేటాయింపు పై యూనియన్ నాయకులతో కలెక్టర్ మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొరాడ చంద్రరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి అప్పారావు, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శేఖర్, డి పి ఆర్ ఓ సాయిబాబా, తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో ప్రతీ వివాహ వివరాలు ముందస్తు నమోదు జరిగేలా పోలీసులు సహకరించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): బాల్య వివాహాలు నిర్మూలనకు రాష్ట్రంలో జరిగే ప్రతీ వివాహానికి సంబంధించిన జనన ధృవీకరణ పత్రం, పదో తరగతి మార్క్ షీట్‌లో నమోదైన జనన ధృవీకరణ వివరాలపై పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి, పెళ్లికాక మునుపే అధికారులు సిబ్బంది, ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో పక్కగా నమోదు జరిగేలా పోలీసు శాఖ సమన్వయంతో అన్ని శాఖలు సహాయ సహకారాలు అందించేలా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సిపిసిఆర్) చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు.

అనకాపల్లి జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనంత లక్ష్మి అధ్యక్షతన పట్టణంలోగల పోలీసు గెస్ట్ హౌస్‌లో బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా మంగళవారం అనకాపల్లి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ పోలీసు అధికారులు, పోలీసు స్టేషన్ల హౌస్ ఆఫీసర్లకు బాల్య వివాహాలు నిలువుదలలో పోలీసుల పాత్ర, ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ బాలల సంక్షేమ కార్యక్రమాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ 2022 జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సర్వే నిను దేశవ్యాప్తంగా 707 జిల్లాల్లో నిర్వహించగా దీంట్లో ఉమ్మడి విశాఖ జిల్లా 223 ర్యాంకు కల్గి, జాతీయ స్థాయిలో 25.4 శాతం సగటు రేటులో ఉన్నట్టు ప్రచురికరించిందని అన్నారు.

దీనిని దృష్టిలో అన్ని ప్రభుత్వ శాఖలు పీటి నివారణకు సమరశంఖం పూరించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. అలాగే మన రాష్ట్రంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మినహా మిగతా 11 జిల్లాలు హెచ్చు, తగ్గుల మధ్య బాల్య వివాహాలు పరంపర కొనసాగుతోందని వెల్లడించిందని అన్నారు.

బాల్య వివాహాలు జరగడం వల్ల వారి మానసిక, ఆరోగ్య భద్రత పూర్తిగా నిర్వీర్య తను దృష్టిలో ఉంచుకొని ఉక్కుపాదం మోపేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ప్రత్యేక దృష్టితో చర్యలు చేపడుతుండటం హర్షణీయమన్నారు.

వార్డు, గ్రామ స్థాయి కార్యకర్తలు మొదలుకొని అన్ని స్థాయిల నాయకులకు బాల్య వివాహచట్టం అనుసరించి వివాహాల్లో పాల్గొనకుండా ఆదేశాలు జారీ చేయాలని ఇప్పటికే అన్ని జాతీయ,ప్రాంతీయ పార్టీల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులకు తమ కమిషన్ నుండి లేఖలు పంపించినట్లు తెలిపారు.

అలాగే ప్రతి బాల్య వివాహంపై ఆయా పోలీసు స్టేషన్లలో స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడులు పట్టించుకోకుండా పూర్తి స్థాయిలో ఎఫ్ఐఆర్ లు నమోదు జరిగేలా ఉత్తర్వులు జారీచేయాలని తమ కమిషన్ రాష్ట్ర పోలీసు డిజిపికి సూచనలు చేసినట్టు తెలిపారు.

అనకాపల్లి ఐసిడిఎస్ పి.డి.కె.అనంత లక్ష్మి మాట్లాడుతూ ప్రధానంగా బాల్యవివాహాలు నిపుదలలో అన్ని ప్రభుత్వ శాఖల శ్రమ, కృషి ఒక ఎత్తైతే, ఒక్క పోలీసు శాఖ అధికారుల చొరవ, ధైర్య సాహసాలు మరో ఎత్తని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పోలీసుల సహకారంపై ఇటువంటి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

అనకాపల్లి దిశ పోలీసు స్టేషన్ డి ఎస్పి ఎం. ఉపేంద్ర బాబు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో అన్ని పోలీసు స్టేషన్లలో బాలల స్నేహపూర్వక వాతావరణం కలిగేలా కృషి చేస్తామని అన్నారు. బాల్య వివాహాలు, పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి నిలిపి శతశాతం ఎఫ్ఐఆర్‌లు నమోదుకు కృషి చేస్తామని అన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల సంక్షేమానికి, వారి అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై విశేష స్థాయిలో అవగాహనా కార్యక్రమాల్లో పోలీసు శాఖ పాల్గొనేలా చర్యలు చేపడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొబేషనరీ అధికారి ఎం.శరత్ బాబు, ఉమ్మడి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సూర్య నారాయణ, ఎన్ హెచ్ ఎం జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్ డాక్టర్ బి.లూసీ కార్నులియా, జిల్లా లోని 33 పోలీసు స్టేషన్లు సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, సబ్ ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

ఎన్ఎఓబి నిర్వాసితులకు ప్యాకేజి పంపిణి

నిర్వాసితులకు న్యాయం జరిగింది : ఎమ్మెల్యే

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): నాలుగు వేల మంది నిర్వాసితులు రోజుల పాటూ నిర్విరామంగా చేసిన నిరసనలకు ప్రతిఫలం లభించింది. మంగళవారం నాడు రాంబిల్లి మండలం వాడనర్సాపురం గ్రామంలో నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నుబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (రేజ) చేతుల మీదగా కొత్తపట్నం, యాత కొత్తపట్నం, వాడనర్సాపురం గ్రామాలకు చెందిన ఎన్ ఎ ఓ బి నిర్వాసితులకు రూ.1,30,000లు, రైస్ కార్డ్ వున్న లబ్ధిదారులకు పార్టీలు, వర్గాలు చూడకుండా రూ. 28కోట్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్యాకేజులు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ ప్యాకేజల కోసం 150 రోజులకు పైగా ధర్నాలు చేసిన సమయంలో తమ గ్రామాలలో వున్న ఇతర పార్టీల నాయకులు ప్యాకేజులు రావని చెప్పేవారన్నారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మటుకు తాము చేస్తున్న ఈ ధర్నా న్యాయబద్ధమైనదని ఎట్టి పరిస్థితుల్లోనూ మీ ప్యాకేజులు మీకు ఇప్పించే పూచి నాదని హామీ ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం వారి చేతుల మీదుగా ప్యాకేజుల అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్యాకేజుల కోసం పూర్తి స్థాయిలో కృషి చేసిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పట్టన్ శెటిలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయా గ్రామాలు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండలం జెడ్పిటిసి దూళి నాగరాజు, ఎంపిపి జ.శిరీషా శ్రీనుబాబు, వైస్ ఎంపీపీ కళరెడ్డి నర్సింహరావు, గ్రామ సర్పంచ్లు, మండల కన్వీనర్ పి.కిషోర్ బాబు, సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Estd. : 1969 Phones : 94401 32213, 94405 92636

VISAKHA MUSIC ACADEMY (Regd.)

విశాఖ మ్యూజిక్ అకాడమి

Proudly presents

A Grand Vocal Concert

Smt. Kasturi Kamala Deepthi (Canada) .. Vocal
Smt. Mantha Sriramya (Chennai) .. Violin
Sri M.Surya Prasada Rao (Srikakulam) .. Mridangam
Sri T.Chaitanya (Visakhapatnam) .. Morsing

At 6.30 p.m. on Sunday, February 18, 2024 at Kala Bharathi A.C.Auditorium, Pithapuram Colony, Visakhapatnam

Concert sponsored by Sri N.Ramachandran in memory of his wife Sundari Ramachandran

Coming months events :
March 24 : Presentation of Ogirala Veera Raghava Sarma award to Smt. Lalitha Madhav (Chennai)
Followed by her Vocal Concert
April 21 : Sri G. D. Phanikumar (Gudur) .. Flute
May 23 : Annamacharya Sankeertanas *Presented by* Chaitanya Brothers (Visakhapatnam)

Visit us at : www.visakhamusicacademy.org Artist's profile overleaf

Kasturi Kamala Deethi is a prominent vocalist in the field of Carnatic music and is a disciple of Sangeeta Kalanidhi Sri T.N. Seshagopalan and had her initial training from Smt. Pappu Padmavati Ravi Shankar and Dr. Pantula Rama. She obtained 'A' grade from All India Radio at the age of 23.

Kamala Deethi was awarded the title Sangeeta Siromani by Sri Varasithi Vinayagar temple of Toronto, Canada., Carnatic Idol 2007 by Carnatica, Chennai , Voleti Venkateswarulu Award and Yagnaraman Endowment prize by Sri Krishna Gana Sabha, Chennai , gold medal by Sri Vijaya Thyagaraja Sangeeta Sabha, Visakhapatnam, Artist of Distinction award by Visakha Music Academy presented by Sangeeta Kalanidhi Dr. Mangalampalli Balamurali Krishna, Tambura prize by VDS Arts Academy, Chennai. .. .. to mention a few. She received 1st prize in the State level music competitions conducted by Government of Andhra Pradesh and 1st prize in the inter-collegiate youth festival conducted by Andhra University for three consecutive years.

Besides presenting her enthralling concerts in almost all leading Sabhas in India, Kamala Deepthi extensively toured abroad visiting countries such as U.S.A and Canada.

విద్యపై ఖర్చు భవిష్యత్ తరానికి పెట్టుబడి

విజయనగరం: విద్యపై ఖర్చుపెట్టే ప్రతీపైసా భవిష్యత్ తరానికి పెట్టుబడిగా తమ ప్రభుత్వం భావిస్తోందని, రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్య నారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రికార్డు స్థాయిలో సుమారు రూ.73వేల కోట్లను ఖర్చు చేశామని, అదీ విద్యకోసం తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అని అన్నారు. స్థానిక జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీకారం చుట్టారు.

సుమారు రూ.3.25 కోట్లతో నిర్మించిన బాలికల హాస్టల్ భవనాన్ని, ఒక్కొక్కటి రూ.1.25 కోట్లతో నిర్మించిన సివిల్, మెటలర్జీ లేబరేటరీ భవనాలను ప్రారంభించారు. సుమారు రూ.3.80 కోట్లతో నిర్మించనున్న వైస్ ఛాన్సలర్ లాంజ్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో విశ్వవిద్యాలయ మ్యాగ్జైన్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, మన విద్యార్థులను ప్రపంచస్థాయి విద్యార్థులుగా తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడం, ట్యాబ్‌ల పంపిణీ, సిబిఎస్‌సి సిలబస్, ఐబిఎంతో ఒప్పందం తదితర కార్యక్రమాలను వివరించారు. ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలోనే ఆన్‌లైన్ విధానంలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ప్రపంచంలోని పలు ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకొని, ఎడెక్స్ కార్యక్రమం ద్వారా సుమారు 2వేల ఆన్‌లైన్ కోర్సులను రాష్ట్ర విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. కోర్సు ఫీజులను సైతం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. అలాగే రాష్ట్రంలోని 40 వేల మంది విద్యార్థులకు ఇంటర్నషిప్ కోసం ప్రముఖ కంపెనీలతో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఇంటర్నషిప్ కాలంలో విద్యార్థులకు స్టైపెండ్ కూడా వస్తుందన్నారు. ఈ రెండు కార్యక్రమాలను ఈ నెల 16న ముఖ్య మంత్రి ప్రారంభిస్తారని మంత్రి వెల్లడించారు. విద్యాసంస్థల్లో పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించడంతో పాటు అవసరమైనంత మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులను కూడా నియమిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగానే సుమారు 2,200 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అధ్యాపకుల ఖాళీల భర్తీ చేపట్టామన్నారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయాన్ని ప్రపంచ స్థాయి యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైన అన్ని పనుల లను కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, విజయనగరం జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి జరుగు తోందన్నారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయం, ప్రభుత్వ వైద్య కళాశాల, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యా లయంతోపాటు బాటు మరెన్నో ఉన్నత విద్యాసంస్థలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. ఉత్తర కోస్తా జిల్లాలకు విజయనగరం విద్యాకేంద్రంగా మారిందని పేర్కొన్నారు. కళలకు రాజధానిగా భాసిల్లుతోందన్నారు. జిల్లాలో నైపుణ్య శిక్షణకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు.

జెఎన్‌టియుజివి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య మాట్లా డుతూ, మంత్రి బొత్స సహకారంతో 2007లో ఏర్పాటైన జెఎన్‌టియుకె, అంచెలంచెలుగా అభివృద్ధి చెంది, మళ్లీ మంత్రి సహకారంతోనే 2022లో విశ్వవిద్యాలయంగా రూపుదాల్చిందని చెప్పారు. యూనివర్సిటీలో ప్రస్తుతం 1668 మంది విద్యార్థులు ఉన్నారని, వీరిలో 1546 మంది హాస్టల్‌లోనే ఉండి చదువుకుంటున్నారని చెప్పారు. బాలుర కోసం మరో హాస్టల్‌ను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీ నుంచి జాతీయ రహదారి వరకు సుమారు రూ.5కోట్ల ఖర్చుతో డబుల్ రోడ్డు, ఎడి ఆడిటోరియం, ఎగ్జామినేషన్ హాలు, వాటర్ ట్యాంకు పనులు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిలో మంత్రి బొత్స సహకారం మరువలేనిదని ఆయన కొనియాడారు.

కార్యక్రమంలో జెఎన్‌టియుజివి రిజిస్ట్రార్ డాక్టర్ జయసుమ, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.గురునాథ్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బి.రాజేష్, డి.వెంకటరావు, డాక్టర్ ఎం.శశి భూషణరావు, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24x7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుభప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24x7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24x7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టా, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676